

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 7 జనవరి 2026 | పేజీలు 8

## బీఆర్ఎస్ హయాంలోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు

# 90 శాతం పనులు పూర్తి

**- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**
**- ప్రాజెక్టులను సందర్శించిన ప్రతినిధి బృందం**





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** జూరాల ప్రాజెక్టు, నార్లపూర్ పంప్‌హౌజ్‌ను మాజీ మంత్రులు డా॥ వి. శ్రీనివాస్ గౌడ్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, డా॥ లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఎస్. రాజేందర్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, అంజయ్య యాదవ్, పట్నం నరేందర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు మరియు తదితరులులతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. ఆంధ్ర నాయకత్వానికి తలొగ్గకుండా పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి చేయాలి. కృష్ణ బేసిన్ లో ఉన్న మహబూబ్ నగర్ కు నీటి వాట కోసం_సిఆర్ ప్రయత్నించారు. గతంలో ఎవరు పట్టించుకోలేదు. జూరాల ఎండి పోయింది.. అక్కడ క్రాప్ హాలిడే ఇచ్చారు..రిజర్వాయర్ లను ఎండగట్టాలని చూస్తున్నారు. ఎండిపోతున్న జూరాల నుంచి రెసర్వాయర్లు యెట్లా నింపుతారు చెప్పాలి. ఆంధ్రలో నీటిపారుదల శాఖలో అక్కడ ప్రయోజనాల కోసం పని చేసిన అధికారిని తెలంగాణాలో సలహాదారుగా నియమించారు.. అక్కడి ప్రయోజనాల గురించే అయన ఆలోచన చేస్తారు. అక్కడ నాయకుల లోపాయికారి ఒప్పందంతో ఆయన ఇక్కడికి వచ్చారు. తెలంగాణాలో మేధావులు లేరా ..ఇంజనీర్లు లేరా.. ఆంధ్ర లో పనిచేసిన వారిని ఎందుకు నియమించారు. బీఆర్ఎస్ అధికారంలో వచ్చిన తరువాత సాగు నీరు రైతులకు సకాలంలో అందించారు. గతంలో ఆర్డీఎస్ గేట్లు పగులగొట్టిన మాట్లాడలేదు..కేవలం_సిఆర్ ఒక్కరే పోరాటం చేసారు. జూరాల నుంచి నీరు తీసుకోవడం సాధ్యం కాదని ఇంజనీర్లు చెప్పారు. పాలమూరు ప్రాజెక్ట్ రూపకల్పన చేసింది ఇంజనీర్లు..బీఆర్ ఎస్ పార్టీ కాదు.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత శ్రీశైలం ద్వారా నీరు తీసుకోవచ్చని ఇంజినీర్లు చెబితే_సిఆర్ సాగునీరు అందించేందుకు పాలమూరు ప్రాజెక్ట్ చేపట్టారు. శ్రీశైలం నీటిలో తెలంగాణకు హక్కు ఉంది. జూరాల ప్రాజెక్టును సందర్శించడం జరిగిందని బురద మాత్రమే ఉందన్నారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని ముందుగానే ఊహించి రిటైర్డ్ ఇంజనీర్ల సూచనతో 217 టీఎంసీలు నిల్వ ఉండే ఈ ప్రదేశంలో ప్రాజెక్టు నిర్మించినట్లు తెలిపారు. టీఆర్ఎస్ ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత కూడా కృష్ణానది నీళ్లను ఎత్తిపోయకుండా టీఆర్ఎస్ ప్రాజెక్టును ఎండగొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు 70 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని ఇప్పుడు మళ్లీ అన్యాయం చేస్తుందన్నారు. రిజర్వాయర్‌లో మూడున్నర టీఎంసీల వరకు కృష్ణా నది నీళ్లు నిలువ ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఉపయోగించుకోలేక రైతుల పంటలు ఎండిపోయేందుకు కారణమైందన్నారు

మిగతా 2లో

## క్షేత్రస్థాయిలో భూభారతి దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్



**గద్వాల సూర్య న్యూస్ :** భూభారతి సమస్యల పరిష్కారం కోసం చేసుకున్న దరఖా స్తులను క్షత్రస్థాయిలో సమగ్రంగా విచారించి వెంటనే పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ బి యం.సంతోష్ ఆదేశించారు మంగళ వారం కేటిదొడ్డి మండలం పాగుంట గ్రామ శివారులోని 103 సర్వే నంబర్‌లో భూభారతి కింద పట్టా భూములు నిషేధిత భూముల జాబితాలో ఉండటంతో ఏర్పడిన సమస్యపై దరఖాస్తు చేసుకున్న స్థానిక రైతులను కలెక్టర్ ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను తెలుసుకు న్నారు.ఈ సందర్భంగా గ్రామంలో దారి సరిగా లేకపోవడం వల్ల బైక్‌పై వ్యవసాయ భూముల్లోకి వెళ్లి క్షత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలిం చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంబంధిత భూముల పూర్వ రికార్డులు, సర్వే వివరాలు, డాక్యుమెంట్లను సమగ్రంగా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి రూల్స్ మరియు రెగ్యులేషన్స్ ప్రకారం నిషేధిత భూములపై వచ్చిన ప్రతి దరఖాస్తును పూర్వపు రికార్డులు, సర్వే డాక్యుమెంట్లు, ఫీల్డ్ సర్వే ఆధారంగా పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును న్యాయపరమైన విధానంతో పారదర్శకంగా ఎటువంటి సందేహాలకు తావు లేకుండా పరిష్కరించాలని స్పష్టం చేశారు. అనంతరం కేటిదొడ్డి మండలం, కేటీదొడ్డి గ్రామంలోని 67 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ ద్విచక్ర వాహనంపై వెళ్లి క్షత్రస్థాయిలో పరిశీలించారు దరఖాస్తులో ఉన్న మిస్సింగ్ సర్వే నంబర్లను ఫీల్డ్‌లో స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు,భూ యజమానుల సమస్యలు, అభ్యంతరాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాల భవన నిర్మాణ పనుల్ని వేగంగా పూర్తి చేసి అప్పగించే విధంగా చర్యలు

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనుల్ని వేగంగా పూర్తి చేసి అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. వైద్య కళాశాల భవనంతో పాటు, మెన్స్ వసతి గృహ భవనాన్ని, మెస్, పార్కింగ్ ఏరియాను కూడా పరిశీలించి ఆర్అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 15వ తేదీ లోపు పూర్తి చేసి అప్పగించే విధంగా పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో ఏమాత్రం ఆలస్యం చేయకుండా మిగతా పనులను అనుకున్న గడువులోపు పూర్తి చేయాలన్నారు. ఫిబ్రవరి 15వ తేదీ లోపు కళాశాల భవనాన్ని అప్పగించే విధంగా పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. మెన్స్ హాస్టల్ భవనాన్ని సందర్శించిన కలెక్టర్ వైద్య విద్యార్థులకు కల్పించిన సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులకు ఆడుకోవడానికి మైదానాన్ని చదును చేసి సౌకర్యంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి కార్యనిర్వాహక ఇంజనీర్ దేశ్యా నాయక్, ప్రభుత్వం వైద్య కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్ ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పదిలో వంద శాతం ఫలితాలు రావాలి : డిఈఓ ఎం గోవిందరాజు



**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** ఈసారి పడితరగతిలో వంద శాతం ఫలితాలు వచ్చేలా కృషిచేయాలని డిఈఓ గోవింద రాజులు ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం పిఆర్టియుటిఎస్ నారాయణపేట జిల్లా శాఖ 2026 డైరీని వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడు తూ గత సంవత్సరం జిల్లాలోని ఉపాధ్యాయుల చక్కని పనితీరు వల్ల ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిం దని అన్నారు. అదేవిధంగా ఈ విద్యాసంవత్సరం పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు వచ్చేలా చూడాలి అన్నారు. ఈ నెల రెండు మూడవ తేదీలలో జరిగిన సైన్స్ ఫెయిర్ విజయవం తము చేసిన అందరికీ అభి నందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, గౌరవ అధ్య క్షులు తిరుపతి, నారాయణ పేట ఎం ఈ ఓ బాలాజీ, సిఎంఓ రాజేంద్ర కుమార్, సెక్టోరియాల్ అధికారులు నాగార్జున రెడ్డి, యాదయ్య శెట్టి, శశి కుమార్ నారాయణ పేట మండలం అధ్యక్షులు ఎం. రఘువీర్, ప్రధాన కార్యదర్శి ఎం. జనార్ధన్, దామర్ గిద్ద, అధ్యక్షులు సత్య నారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శిరమేష్, ఉట్కూర్ ప్రధాన కార్యదర్శి నర్సింహా రెడ్డి, కార్యాలయం సిబ్బంది ఉదయభాను, శశికల, శ్రీకాంత్, కళ్యాణ్,రంజిత్, నరేష్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అవుట్ పోస్టు నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

### - అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ ఆలస్యం ఉపేక్షంచేది లేదు : ఎస్పీ



**ఆత్మకూరు /సూర్యన్యూస్:** మంగళవారం రోజు జిల్లా ఎస్పీసునీత రెడ్డి,ఐపీఎస్ అమరచింత పోలీస్‌స్టేషన్ పరిధిలోని జూరాల పోలీస్ అవుట్ పోస్టు నిర్మాణం పనులను పరిశీలించారు. నిర్మాణంలో ఉపయోగిస్తున్న సామగ్రి నాణ్యత, పనుల పురోగతి, భద్రతా ప్రమాణాలను క్షణ్ణంగా తనిఖీ చేసి, ఎక్కడ లోపాలు తలెత్తకుండా నిర్మాణ పనులు నాణ్యతగా, నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని పోలీస్ అధికారులకు, కాంట్రాక్టర్‌కు ఎస్పీ పనులు చేపట్టాలని సీరియస్‌గా సూచించారు. పోలీస్ అవుట్ పోస్టు అంటే కేవలం భవనం కాదొ ప్రజల భద్రతకు బలమైన పునాది. అందుకే నాణ్యతలో రాజీ లేదు, పనుల్లో ఆలస్యం అంగీకారం కాదని స్పష్టం చేశారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసు మౌలిక సదుపాయాలు బలపడితేనే ప్రజలకు భద్రత, పోలీసులకు సమర్థవంతమైన సేవ సాధ్యం. ప్రతి రూపాయి ప్రజల నమ్మకానికి ప్రతీక. అందుకే ప్రతి నిర్మాణం నాణ్యతకు మాదిరిగా ఉండాలి. బాధ్యతతో పనిచేసిన వారిని గుర్తిస్తాం, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అన్నారు. వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, అమరచింత ఎస్సై స్వాతి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ముండ్ల కంప పన్నుల్లో కూలీలు

### - 30 రోజులు గడిచిన అందని కూలీ డబ్బులు



**సూర్య ఉండవల్లి న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరాధారణకు గురైన కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయి. 2026 సంవత్సరంలో మండలంలోని ముండ్లకంప పనుల కూలీలు నిమగ్నమయ్యారు. ఉపాధి హామీ ద్వారా నాటిన చెట్ల చుట్టూ గడ్డి మొక్కలు కంపచెట్లను తొలగించేందుకు పన్నుల మంజూరు చేయడంతో కూలీలు పనుల దగ్గర అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. చేతులకు ముండ్లు విరిగి. స్వల్ప గాయాలు అయి రాత్రి వేళలో చేతులు నొప్పులు వేసి తినడానికి ఇబ్బందులు ఎదురవుతున్నట్లు కూలీలు రజాక్ మద్దిలేటి తెలిపారు. మండలంలోని 15 గ్రామపంచాయతీలో సుమారు 330 మంది కూలీలు పనిచేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. కూలి పనులు చేసి 30 రోజులు గడిచిన ఇంతవరకు కూలి డబ్బులు అందలేదని కూలీలు ఆవేదన వ్యక్తపరిచారు. పనిచేసిన డబ్బులు రాకపోవడంతో సంక్రాంత్రి పండగ సందర్భంగా పిల్ల జల్లలతో ఉపవాసాలు ఉండే పరిస్థితి ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి వెంటనే కూలీ డబ్బులు చెల్లించి కూలీలకు న్యాయం చేయాలని కోరుతున్నారు. టెక్నికల్ సిబ్బందికి అందరి జీతాలు ఉపాధి హామీ పథకంలో క్షత్రస్థాయిలో పరిశీలించి ఎంపీ రికార్డు చేసి ఆన్లైన్లో నమోదు చేసి కూలీలకు చెల్లింపులు జరిగే క్రియలో టెక్నికల్ సిబ్బంది పాత్ర కీలకంగా ఉంటుంది. కష్టపడి కూలీల కన్నా ఎక్కువ పర్యవేక్షణ చేసిన నాలుగు నెలల నుంచి జీతాలు లేనందున. ఆ కుటుంబాల ను గడపడం కష్టంగా మారిందని వారు ఆ వేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే టిఏలకు జీతాలు విడుదల చేయాలని కోరుతున్నారు.

## నేటి నుంచి 11 వరకు నీటి సరఫరా బంద్

**గండీడ్ మేజర్ న్యూస్:** ఎల్లూరు నుండి గౌరీదేవిపల్లి వరకు ఉన్న ప్రధాన పైపులైన్ వద్ద వాల్వ్ నిర్వహణ పనులు చేపట్టడం వల్ల ఉమ్మడి గండీడ్ మండలంలోని అన్ని గ్రామాలకు జనవరి 7 నుంచి జనవరి 11 వరకు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు సహకరించాలని మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థి విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ : సర్పంచ్ కే. భగవంత్



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని కుర్తి రావులచెరువు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం సర్పంచ్ భగవంతు జన్మదిన సందర్భంగా విద్యార్థి, విద్యార్థులకు సర్పంచ్ భగవంతు చేతుల మీదుగా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని అన్నారు. తాను బాల్యంలో చదువుకున్న పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పటేల్ శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ గౌడ్, దేవన్న, మల్లప్ప, వెంకటన్న, ఆనంద రాజ్, దేవరాజ్, రాజేష్, వైయస్ కిష్టప్ప, అగ్గి జయన్న, రాజశేఖర్ విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 90 శాతం పనులు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

నాలుగు రిజర్వాయర్లు పూర్తయినా కృష్ణానది నీళ్లను ఎందుకు పంపిణీ చేయలేదని అన్నారు పాలమూరు ప్రాజెక్ట్ 90 శాతం పూర్తి ఐంది.. మోటార్ లు ఆన్ చేయడానికి ముందుకు రావడం లేదు.. మంత్రులు అవగాహనా లేకుండా మాట్లాడుతున్నారు. కాలువలు కాలేదని అంటున్నారు.. కనీసం మోటార్ ల కరెంటు బిల్ కట్టలేని స్థితిలో ప్రభుత్వం ఉంది..క్షేత్ర స్థాయికి వస్తే మంత్రికి బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన 90 శాతం పనులు చూపిస్తాం. ప్రజల కోసం మా తాపత్రేయం... కానీ మీరు అబద్ధాలు మాట్లాడి ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత తట్టెడు మట్టి ఎత్తలేదు.. కనీసం ఎస్ఎల్బీసీలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలు బయటికి తీయలేదు. 10 శాతం పనులు పూర్తి చేసి పాలమూరు ప్రాజెక్ట్ ద్వారా రైతులకు సాగునీరు ఇవ్వాలి. పాలమూరు రైతులకు చేస్తున్న అన్యాయం..రైతులకు చేస్తున్న మోసంపై గ్రామ గ్రామాన తిరిగి ప్రజలకు వివరిస్తాము. కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే విధంగా నిర్లక్ష్యం చూపితే ప్రజలు బుద్ధి చెబుతారు.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తాం.

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎన్నికైన అపెక్స్ విద్యార్థులు

### - జిల్లా సైన్స్ ఫెయిర్‌లో అద్భుత ప్రతిభ



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** ఈనెల 5న ఫాతిమా పాఠశాలలో నిర్వహించిన జిల్లా వైజ్ఞానిక సదస్సులో భయమ్మతోట అపెక్స్ సెంట్రల్ పాఠశాల బ్రాంచ్ విద్యార్థులు ఐజాన్,ఇబ్రహీం ప్రెసెంట్ చేసిన వాటర్ హార్వెస్టింగ్ థీమ్, హెల్త్అండ్‌హైజీన్‌కు మొదటిస్థానం పొందారని పాఠశాల యాజమాన్యం రామారావు,ప్రిన్సిపల్ చైతన్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండు మొదటి స్థానాలు పొందిన విద్యార్థులు ఈనెల కామారెడ్డిలో 7 నుండి 9 తేదీలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎన్నికయ్యేలా ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు పాఠశాల డైరెక్టర్ అభినందించారు.

## ఘనంగా మైసమ్మకు బండ్ల బోనాలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని పర్వతాపూర్ మైసమ్మ బ్రహ్మోత్సవాలు (జాతర లో) భాగంగా మైసమ్మ అమ్మవారికి మంగళవారం తెల్లవారు జామున రథోత్సవము (తేరు) సాయంత్రం శకటోత్సవము (బండ్లుతిరుగుట), బోనాలు, ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, సర్పంచ్ బాలయ్య, ఈవో నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మైసమ్మ అమ్మవారికి భక్తులు ఘనంగా బోనాలను సమర్పించారు. ఇందులో ఎద్దుల బండ్లతో,వాహనాల ఊరేగింపులు, శివసత్తుల పూనకాలతో, అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, ఉప సర్పంచ్ అంబేద్కర్, ఆలయ మాజీ చైర్మన్లు, ఏఎంసీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, రామచంద్రయ్య, మైనుద్దీన్, సుభాన్ చారి,మాధవులు, ఆలయ పూజారులు, ఆలయ సిబ్బంది గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్యాసింజర్లను తరలిస్తున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్

### - మద్దూరు ఎస్సై విజయ్ కుమార్



**మద్దూరు సూర్యన్యూస్:** పరిమితికి మించి ప్యాసింజర్లను తరలిస్తున్న వాహనాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని, ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు మద్దూర్ టౌన్ పరిధిలో పరిమితికి మించి ప్యాసింజర్లను తరలిస్తున్న ఆటోలు, ఇతర వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో నిబంధనలకు విరుద్ధంగా ప్యాసింజర్లను తరలిస్తున్న రెండు వాహనాలను సీజ్ చేసి యం వి ఐ అధికారులకు అప్పగించడం జరిగిందని, అలాగే వాహన చట్టాలను ఉల్లంఘించిన 20 వాహనాలకు మొత్తం రూ.6,365/- జరిమానా విధించడం జరిగిందని ఎస్సై వివరించారు. పరిమితికి మించి ప్యాసింజర్లను తరలించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం అధికంగా ఉంటుందని, ఇది ప్రయాణికుల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారుతుందని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా ఆటోలు, గూడ్స్ వాహనాల్లో అక్రమంగా ప్యాసింజర్లను లేదా ఓవర్‌లోడింగ్‌తో సరుకులను తరలించకూడదని పోలీస్ స్టేషన్లో వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రజల ప్రాణాల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, వాహనదారులు తమ వాహనాలకు అనుమతించిన పరిమితికి లోబడి మాత్రమే ప్యాసింజర్లు లేదా సరుకులు తరలిస్తూ, హెల్మెట్, సీటుబెల్ట్, లైసెన్స్, వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరిస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

## గుట్టను ఇతరులకు కేటాయించరాదని ఆర్డీవోకు వినతి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని పంజుగుల రెవిన్యూ, తుర్కలపల్లి గ్రామపంచాయతీకి చెందిన సర్వేనెంబర్ 522లో 50 ఎకరాలలో ఉన్న గుట్టను ఇతరులకు కేటాయించరాదని కోరుతూ తుర్కలపల్లి గ్రామ సర్పంచ్ వంగూరి లత శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వార్డు సభ్యులు, గ్రామస్తులతో కలిసి కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మోదుగు పూర్ణ జనార్దన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. 60 సంవత్సరాల నుండి రైతులు, కూలీలు, గొర్రెల కాపరులకు ఈ గుట్ట ఎంతో జీవనాధారంగా ఉందని తెలిపారు, గుట్టను కాపాడుకుంటూ జీవనాధారం పొందుతున్నామని గుట్టను ఇతరులకు కేటాయించడం సరైంది కాదని వారు మండిపడ్డారు, గ్రామ కంఠం భూమిని ఇతరులకు కేటాయిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని సర్పంచ్ వంగూరి లతా శేఖర్ రెడ్డి హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రామచద్రయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని డిఎంకు వినతి.

**కల్వకుర్తి సూర్యన్యూస్:** బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళవారం తుర్కలపల్లి గ్రామ సర్పంచ్ లతా శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు కల్వకుర్తి డిపో మేనేజర్ సుభాషినికి వినతిపత్రం అందజేశారు. ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం ఒంటిగంటకు, సాయంత్రం 4, 5 గంటలకు బస్సు నడపాలని వారు కోరారు. వినతి ఇచ్చిన వారిలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పాడిరైతులు డిసిసిబి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** పాడి రైతులు డిసిసిబి బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి బ్యాంక్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పోమాలలో,గ్రామ విజయ డైరీ ప్రెసిడెంట్ నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాడి రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..కనీసం రెండు ఎకరాలు భూమి కలిగిన పాడిరైతులకు డిసిసిబి బ్యాంకు ఆధ్వర్యంలో సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేస్తామని,ప్రస్తుతం పాడి రైతులకు ఉన్న పాల బిల్లుల సమస్యలను పరిష్కరించేందుకు, స్థానిక పాల సెంటర్ ప్రెసిడెంట్ కు లోన్ సౌకర్యం కల్పిస్తామని, దీంతో రైతుల పాల బిల్లుల సమస్యలను అధిగమించవచ్చని, ప్రతి పాడి రైతు డిసిసిబి బ్యాంక్ అందించే సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకొని ,ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ అధికారులు రమేష్,హరిబాబు, ప్రశాంత్, అధిక సంఖ్యలో పాడి రైతులు పాల్గొన్నారు.

## నేడు చేనేత కార్మికులకు చేనేత పరికరాలపంపిణీ

**రాజోలి సూర్య న్యూస్:** రాజోలి మండల కేంద్రంలో రాజోలి చేనేత కార్మికుల కు 07-01-2026న రాజోళి రైతు వేధిక నందు సమయం మధ్యాహ్నం 3 గంటలకు రాజోళి క్లస్టర్ మరియు అలాంపూర్ క్లస్టర్ లబ్ధి దారులకు పరికరాల పంపిణీ కార్యక్రమం ఉండునని జోగుళాంబ గద్వాల్ జిల్లా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య ఒక ప్రకటనలో తెలియచేసారు కావున రాజోళి క్లస్టర్,అలాంపూర్ క్లస్టర్ (మొదటి విడుత)లబ్ధి దారులు ఇట్టి కార్యక్రమానికి హాజరు కాగలరని మనవిచేశారు.

**CHANGE OF NAME**

I, Mohammed Jeelani S/o Late Mohammed Kathal Ahmed, R/o H-No: 5-4-81, Tayyab Nagar, Mahabubnagar town and Dist.Telangana, hereby state that my name was recorded in my Passport No A6291484 as GULAM JEELANI. My actual and correct name as per Aadhar and Pan Card is MOHAMMED JEELANI.

**మిస్సింగ్ సర్టిఫికేట్**

నా పేరు P.రాఘవేందర్ S/o P. బాలశంకర్, R/o గుడిగానిపల్లి గ్రామము, ఊర్కొండ మండలము, నాగర్‌కర్నూల్ జిల్లా నేను తేది: 30-12-2025 నాడు గుడిగానిపల్లి నుండి ఊర్కొండ వెళ్ళే సమయంలో నా 10th Class ఒరిజినల్ మెమో పోయినది. దయచేసి ఎవరికైనా దొరికినచో క్రింది సెల్ నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరు.
Memo No. G.G.0525181, Roll No. 0815044, 2008 Batch
సెల్ : 9032918158

## పిఆర్‌టియుతోనే ఉపాధ్యాయ హక్కుల సాధన



**కోడేరు, సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల విద్యాధికారి భాస్కర్ శర్మ చేతుల మీదుగా పిఆర్‌టియు 2026 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు మండలశాఖ సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పిఆర్‌టియుతోనే పరిష్కరించబడతాయి అని, పెండింగ్ సమస్యలన్నీ త్వరలోపరిష్కరించబడతాయి అని మాట్లాడారు. పిఆర్‌టియు ద్వారానే ఉపాధ్యాయుల హక్కుల సాధన సాధ్యమవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ కోడేరు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, ఎత్తం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, క్లాస్ మేట్ క్లబ్ వ్యవస్థాపకులు మరియు పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు వాస రాఘవేందర్, పిఆర్‌టియు జిల్లా కార్యదర్శి రంగు రమణయ్య, పిఆర్‌టియు మండల అధ్యక్షులు ఎం.వెంకటస్వామి, మండల ప్రధాన కార్యదర్శి ఎం. శివకుమార్, మండల అసోసియేట్ అధ్యక్షులు సి. లక్ష్మ రెడ్డి, మండల కార్యదర్శి ఎస్. నాగరాజు గౌడ్, సంఘ సభ్యులు రాజేష్, జడ్పీహెచ్ఎస్ కోడేరు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు జిపిఎస్, సిపిఎస్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రామ్‌రెడ్డిపల్లిలో రావేఫ్ ఆధ్వర్యంలో రైతుల సదస్సు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో మంగళవారం పాలెం రావేప్ విద్యార్థుల ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు, గ్రామీణ భాగస్వామ్య వనరుల విశ్లేషణాత్మక పటం ద్వారా గ్రామంలోని వ్యవసాయ భూములు నీటి వనరులు, చెరువులు, సాగునీటి కాలువలు, పంటలు వివరాలు రైతులకు అవగాహన చేశారు. రావేప్ విద్యార్థినులు గ్రామ వనరులను సద్వినియోగం చేసుకొని రైతులు అభివృద్ధి చెందాల్సిన అంశాలు వివరించి అవగాహన చేశారు, రైతులు సాగు చేస్తున్న పంటల తీరుపై వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు, పరస్పర అంశాలు చర్చించి మెరుగైన పంటల ఉత్పత్తులకు ముందుకు సాగాల్సిన పద్ధతులు అవగాహన చేసుకున్నారు, సర్పంచి కర్నాటి యాదవ రెడ్డి, రైతులు చీమర్ల విష్ణువర్ధన్ రెడ్డి, చీర్ల విజయ్, కొమ్ము చంద్రయ్య, మహిళా రైతులు, పాలెం రావేప్ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరంలో నిర్వహించే నిత్యాన్నదానానికి దాతలు విరాళం



**అచ్చంపేట సూర్య న్యూ స్:** నల్లమల కొండల్లో వెలసిన ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నిత్యా న్నదానానికి నడింపల్లి గ్రామానికి చెందిన బీరం ప్రతాపరెడ్డి దంపతులు ఉమామహేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించే నిత్య అన్నదానానికి తమ వంతుగా 20, 116 రూపాయలు విరాళంగా అందజేశారు. మంగళవారం ఆలయ కమిటీకి ఈ నగలను వారు స్వయంగా అందజేశారు వారికి స్వామివారి సేవలో భాగస్వాము లైన దంపతులకు ఆలస్ చైర్మన్ బీరం మాధవరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విరాళం అందించిన దాతలకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా చత్రపతి చౌహన్



**అచ్చంపేట సూర్య న్యూస్ :** ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అచ్చంపేటకు చెందిన చత్రపతి చౌహాన్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రావుల కృష్ణ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేసిన చౌహన్ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా చత్రపతి చౌహన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## మహిళా సంఘాల రుణబకాయిదారులపై రెవెన్యూ రికవరీ చట్టం

### - స్త్రీనిధి మేనేజర్ విక్రమ్ కుమార్
### - అప్పు కట్టకపోతే ఆస్తులు జప్తు
### - సంఘ సభ్యులు బాధ్యులే





**బిజినేపల్లి, సూర్యాన్యూస్:** స్త్రీనిధి రుణబకాయిదారులపై రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైనట్లు స్త్రీనిది మేనేజర్ విక్రమ్ కుమార్ తెలిపారు. మంగళవారం బిజినేపల్లి మండల మహిళ సమాఖ్యలో రెవెన్యూ రికవరీ చట్టంపై మహిళా సంఘ సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న మహిళా సంఘాలలో కొందరు సభ్యుల అనాలోచిత చర్యల కారణంగా మొండి బకాయిలు పేరుకు పోతున్నాయని దీని కారణంగా అర్హులైన ఎందరో సభ్యులు రుణం పొందలేని స్థితిలో ఉన్నారని ఇలాంటి సభ్యులపై రెవెన్యూ రికవరీ చట్టం ఉపయోగించి రికవరీ జరిపేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ చట్టాన్ని ఉపయోగించడం ద్వారా మొండి బకాయిదారుల ఆస్తులు జప్తు చేసి రుణానికి జమ చేసుకునేందుకు అవకాశం ఉంటుందని, ఒకవేళ సంఘ సభ్యురాలికి ఎలాంటి ఆస్తులు లేని పక్షంలో సంఘం బాధ్యులుగా ఉంటుందని ఇతర సభ్యులు బకాయి చెల్లింపు జరపవలసి వస్తుందని తెలిపారు. సంఘంలోని సభ్యులు పరస్పరం అవగాహన కల్పించుకొని బకాయిలు లేకుండా చూసుకోవాలని కోరారు. సెర్ప్ మరియు స్త్రీనిధి అధికారులు గ్రామాలలో రెవెన్యూ రికవరీ చట్టం పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీసీ, వివోఏలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ కళాభవన్‌లో ఉర్దూ ఘర్ నిర్మాణం వద్దు

### - ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నిరసన



**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాభవన్ లో ఉర్దూగర్ నిర్మాణం చేపట్టవద్దని ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవనం ప్రాంగణంలో చేపట్టిన నిరసనలో ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు, అంబేద్కర్ కళాభవన్ పరిరక్షణ సమితి జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఎల్ల తరబడి కొనసాగుతున్న అంబేద్కర్ కళాభవనానికి ఎలాంటి ఆధారాలు లేవనడం బాధాకరమని, మోసపూరిత పత్రాలు సృష్టించి దౌర్జన్యంగా ఉర్దూగర్ నిర్మాణం పనులు చేపట్టడం దుర్మార్గమన్నారు. అంబేద్కర్ కళాభవనం లో మతపరమైన నిర్మాణాలు చేపట్టకుండా ముస్లిం, క్రైస్తవ, హిందువులకు మధ్య భేదాభిప్రాయాలకు తావు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ రెవెన్యూ ఎస్సీ సంక్షమ శాఖ అధికారులు స్పందించి అంబేద్కర్ చాలా భవనాన్ని పరిరక్షంచాలని లేదంటే ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు. అంబే ద్కర్ కళాభవనం పరిరక్షణ సమితి జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ సింగిరెడ్డి పరమేశ్వర్, కో – చైర్మన్ రాయికంటి రాందాస్, అధ్యక్షులు పాతూరు రమేష్, ఉపాధ్యక్షులు రిటైర్మెంట్ ఆర్మీ బాలరాజు, ప్రధాన కార్యదర్శి రాజగాని అశోక్, మహిళా విభాగం ఇన్చార్జి శ్రీవల్లి, కార్యదర్శులు పడకంటి యాదగిరి, ఆదిష్ణు,శాంతయ్య రిటర్మెంట్ ఆర్మీ, అందినాయకుడు, తిరుమలయ్య, కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## తక్షణమే రైతుల వడ్లను కొనుగోలు చెయ్యాలి : అఖిల పక్షల నాయకులు



**సూర్య మేజర్‌న్యూస్:** చిన్నంబావి మండల కేంద్రంలో నెల రోజులు అవుతున్న రైతులు ఆరాబోసిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చెయ్యకపోవడంతో అఖిల పక్షల నాయకులు వడ్ల కుప్పల దగ్గరికి వెళ్లి పరిశీలించారు. ఈసందర్బంగా అఖిల పక్షల నాయకులు మాట్లాడుతూ రైతులు ఆరాబోసిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చెయ్యకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. జూపల్లి స్వంత మండలంలో రైతుపై ఇంత వివక్షత తగదన్నారు.రెండు రోజులలో అధికారులు స్పందించకుంటే మండల కేంద్రంలో పెద్దఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. గన్ని బ్యాగులు కూడా సరఫరా చేయలేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రైతులతో కన్నీరు పెట్టించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించిన దాకలాలు లేవన్నారు. మండలంలో అఖిల పక్షం నాయకులం రైతులకు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మునిస్వామి, బీజేపీ నాయకులు శ్రీధర్ రెడ్డి, ఉగ్ర నర్సింహ, చిన్న మల్లయ్య, బిఆర్ఎస్, నాయకులు ఆటో కురుమయ్య, శివారెడ్డి, తదితరులు పాలొగొన్నారు.

## ఓటరు జాబితాపై అభ్యంతరాలను పరిష్కరించేందుకు కృషి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :మున్సిపాలిటీల్లో ప్రచురించిన ఓటరు జాబితా పై రాజకీయ పార్టీల అభ్యంతరాలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి మున్సిపాలిటీల్లో ప్రచురించిన ఓటరు జాబితా పై రాజకీయ పార్టీల అభ్యంతరాలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ జాబితాలో ఫోటోలు లేకపోవడం సహా, డబల్ ఓట్లు, తప్పుగా వార్డులు మ్యాప్ కావడం, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వాటిల్లో సౌకర్యాలపై పలు అభ్యంతరాలను వ్యక్తం చేశారు.రాజకీయ పార్టీల ప్రతినిధుల అభ్యంతరాలపై కలెక్టర్ స్పందిస్తూ ప్రస్తుతం ప్రచురించిన ఓటరు జాబితాలో ఫోటోలు లేని విషయం వాస్తవమని,ఫోటోలతో కూడిన ఓటరు జాబితా ప్రచురించే విధంగా ఎన్నికల సంఘానికి నివేదిస్తామని తెలియజేశారు.అదేవిధంగా డబుల్ ఓట్ల అంశంపై అటువంటివి ఏవైనా ఉంటే తప్పనిసరిగా డిలీట్ చేయడం జరుగుతుందని,రాజకీయ పార్టీల ప్రతినిధుల దృష్టిలో ఏవైనా ఇంకా ఉంటే అధికారులకు సమర్పించితే డిలీట్ చేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా వార్డు మ్యాపింగ్ లో తప్పుల్ని కూడా అభ్యంతరాల ఆధారంగా సరి చేయడం జరుగుతుందని తెలియజేశారు.అదేవిధంగా మున్సిపాలిటీల్లో గ్రామీణ ఓటర్లు నమోదయి ఉంటే వారిని తప్పనిసరిగా తొలగించడం జరుగుతుందని తెలిపారు.రాజకీయ పార్టీల దృష్టిలో అలాంటి ఓటర్లు ఎవరైనా ఉన్నట్లు తెలిస్తే అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా తొలగించవచ్చుని సూచించారు. అనంతరం 10వ తేదీన ఫైనల్ డ్రాఫ్ట్ పబ్లిక్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీకి ఓటర్ జాబితా కాపీలను తప్పనిసరిగా ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు.పోలింగ్ కేంద్రాల అంశంపై కలెక్టర్ మాట్లాడుతూ 2000 పైగా ఓటర్లు ఉన్న వార్డుల్లో మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. మిగతా వార్డుల్లో రెండు పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్ల పోలైట్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**దేవరకద్ర సూర్యన్యూస్:** ఈరోజు కౌకుంట్ల మండల కేంద్రంలోని పొలైట్ ఉన్నత పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. అని. పాఠశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. దీని సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది. అని వారు అన్నారు. ఈ సందర్భంగా అఖిల విద్యాశాఖ మంత్రిగా, సాయికుమార్, ఉదయ్ కుమార్ కలెక్టర్, సిద్ధార్థ జిల్లా విద్యాశాఖ అధికారిగా, పూజ మండల విద్యాధికారిగా, సయ్యద్ నవీన్ పాఠశాల ప్రిన్సిపాల్‌గా, వై శివకుమార్ వైస్ ప్రిన్సిపల్‌గా మిగతా విద్యార్థులందరూ కూడా ఉపాధ్యాయులుగా వ్యవహరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క ఉపాధ్యాయ బృందం మరియు ప్రిన్సిపాల్ పాల్గొని మంచిగా బోధించిన విద్యార్థులకు మెమెంటోస్ ఇవ్వడం జరిగింది.

## గురుకుల ఎగ్జామ్ రాయడానికి విద్యార్థులకు ప్రత్యేక పుస్తకాలను అందించిన గ్రామ సర్పంచ్ నాగమణి రఘు



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలం ఇబ్రహీం పట్నం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువు తున్నా ఆ గ్రామ విద్యార్థులకు గురు కుల 5 వ తరగతి ప్రవేశం కోసం ప్రత్యేకంగా ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు మెటీరియల్ అందించడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థి బాగా మంచిగా చదివించే బాధ్యత గ్రామ సర్పంచ్ నాగరాణి రఘు తీసుకుంటా అని తెలపడం జరిగింది. గ్రామ ఉప సర్పంచ్ మునిస్వామి. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సురేష్.వేణుగోపాల్. నాగరాజు.అశోక్ పాల్గొన్నారు.

## రుచికరమైన భోజనాలతో విద్యార్థుల ఆరోగ్యం

### - మండల విద్యాధికారి శివప్రసాద్



**సూర్య ఉండవెల్లిన్యూస్:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద పిల్లలకు కడుపు నింపేందుకు మధ్యాహ్నం పాఠశాలలో రుచికరమైన భోజనాలు ఏర్పాటుతోపాటు విద్యార్థుల ఆరోగ్య విద్య కు ఉపయోగప డుతుందని మండల విద్యాధికారి శివప్ర సాద్ అన్నారు. మంగళవారం పరిధిలోని తక్కశిల జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలను సందర్శించి పరిశీలించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠాలు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలోనే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రభుత్వానిబంధాలను మేరకు రుచికరమైన భోజనాలు చేయడంతో సంతోషం వ్యక్తపరిచారు. కూరగాయలతో భోజనం సాంబరు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్



**గోపాలపేట సూర్య :** మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సర్పంచ్ కర్రోళ్ల స్వప్న సందర్శించారు ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని సక్రమంగా ఉన్నదా లేదా అని పరిశీలించారు విద్యార్థులకు నాణ్యమైన మంచి భోజనం అందించాలని సూచించారు పాఠశాలలో సౌకర్యాలను పరిశీలించారు సమస్యలను హెచ్ఎం అడిగి తెలుసుకున్నారు.

# కృష్ణా జలాల కోసం బిఆర్ఎస్ పార్టీ పోరుబాట

### - జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో కలిసి సందర్శించిన బాసు హనుమంతు నాయుడు



**గద్వాల సూర్య న్యూస్ :** జూరాల ప్రాజెక్టు నుంచి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నీరు తీసుకోవాల్సిందని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అసత్య ప్రచారంపై మరియు నీటి లభ్యత లేని జూరాల దగ్గర పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకం చేపడతాం అన్న కాంగ్రెస్ పార్టీ ప్రకటనలను,పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు తీసుకోవడానికి అనుకూలం కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియజేయడానికి ఉమ్మడి పాలమూరు బీఆర్ఎస్ మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యే విజయుడు,మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్, మరి జనార్దన్ రెడ్డి,పట్నం నరేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి లతో కలసి, గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు జూరాల ప్రాజెక్టును సందర్శించారు. ఈ కార్యక్రమంలో జాంపల్లి వెంకటేశ్వర రెడ్డి, రాజారెడ్డి, వెంకటేష్ నాయుడు, మోనేష్, గంజిపేట రాజు, శ్రీరాములు, శ్రీనివాస్, గోవిందు, భరత్ సింహారెడ్డి, లక్ష్మారెడ్డి, అబ్రహం, నాగరాజు, గొనుపాడురాము, రజినిబాబు, శ్రీనివాసులు, వెంకటేష్, నరసింహులు, రవి, వీరేష్, ఉమ్మడి మహబూబ్ నగర్ మరియు గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద మెమోరియల్ క్రిట్ టోర్నమెంట్ ప్రారంభం

### - టాస్ వేసి ప్రారంభించిన దేవరకద్ర ఎస్సై బి.నాగన్న.
### - పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, సర్పంచ్ నరేష్



**దేవరకద్ర సూర్యన్యూస్:** స్వామి వివేకానంద మెమోరియల్ క్రిట్ టోర్నమెంట్ ను మంగళవారం రోజు కౌకుంట్లలో టాస్ వేసి ప్రారంభించిన దేవరకద్ర ఎస్సై బి. నాగన్న. స్థానిక సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా కౌకుంట్లలో క్రిట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కాకపోతే సరైన స్టేడియం లేకపోవడంతో ఇబ్బందిగా ఉందని అన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 30 వేల రూపాయల నగదు, రెండవదిగా 20 వేల రూపాయల నగదు అందిస్తున్నామని తెలిపారు. మొత్తం 42 టీంలు పాల్గొంటున్నాయని ఈనెల 18వ తేదీన ఫైనల్ మ్యాచ్ ఉంటుందని తెలిపారు. అంతకు ముందు టాస్ వేసి టోర్నీ ప్రారంభించిన ఎస్సై బి.నాగన్న మాట్లాడుతూ క్రీడలు శరీరదారుఢ్యానికి, మానసిక వికాసానికి తోడ్పడతాయని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా సోదర భావంతో క్రిట్ ఆడాలని, క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అబశ్రీశ్రీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పుట్టపల్లి సర్పంచ్ చెన్నకేశవులు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కౌకుంట్ల మాజీ ఎంపిటిసి అంజనేయులు, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ రామలింగేష్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి

### - మెరిట్ విద్యార్థులకు నగదు అందజేత
### - తెల్కపల్లి యం.పి.డి.ఓ తరుణ్



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద మెరిట్ విద్యార్థులకు వరం దాత సిగ్మా అడ్వాన్స్ సిస్టమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ చీమర్ల దామోదర్ రెడ్డి అందిస్తున్న నగదు ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని తెల్కపల్లి యం.పి.డి.ఓ తరుణ్ అన్నారు. మంగళవారం తెలకపల్లి, తాడూరు, నాగర్ కర్నూల్ మండలాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8,9,10 వతరగతి మెరిట్ విద్యార్థులకు విద్యార్థులకు 4 నెలలకు సంబంధించిన నగదు 1,90,800 రూపాయల నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3 మండలాలలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేసినట్లు వారు తెలిపారు.ఈ మెరిట్ పారితోషకాన్ని దాత చీమర్ల దామోదర్ రెడ్డి గత 8 సంవత్సరాలు పైగా ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద కుటుంబాలకు చెందిన మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించడం గొప్ప విషయమని అన్నారు. విద్యదాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్తులో విద్యాపరంగా ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.ఎల్.ఆర్ విద్యా సంస్థ కరెస్పాండంట్ ఉంద్యాల రాజమహేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాద్యాలు శోభన్ బాబు, ఉపాధ్యాయులు జయమ్మ, అరవింద్, ఆనంద్, సత్య వాణి, లక్ష్మ, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు

# కోటకొండ డబుల్ రోడ్డును వెంటనే పూర్తిచేయాలి

### - కలెక్టర్‌కు బిజెపి, బిఆర్ఎస్ వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట మండలం అప్పకి పల్లి నుండి కోయిల కొండ కు వెంటనే డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయాలని మంగళవారం బిజెపి,బి ఆర్ ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోడ్డు 20 22 - 23 సంవత్సరంలో మంజూరు అయిందనీ అన్నారు.. అట్టి రోడ్డు పనుల్లో బొమ్మను పాడ్ నుండి బోయిలపల్లి వరకు రోడ్డు పనులు ఆపివేశారని అలాగే కోట కొండ గ్రామ శివారులో ఫారెస్ట్ పర్మిషన్ రాలేదని అట్టి పను లు కూడా నిలిపివేశారనీ తెలిపారు. అదేవిధంగా కోట కొండ గ్రామంలో కూడా ఎలాం టి పనిని ప్రారంభించ లేదన్నారు. ఇట్టి పనులు ఆపడం వలన రోడ్డుపై వెళ్ళే ప్రజలకు దుమ్ము , ధూళి తో పాటు ప్రయాణం కూడా నర కప్రాయంగా సాగుతుందనీ ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలు వైద్యం కోసం వెళ్ళడా నికి, అంబులెన్సు కూడా గ్రామాలకు రావడానికి ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. గత వర్షాకాలంలో రోడ్డు బుర దమయమయ్యి బస్సులు రాక నారాయణ పేటకు వెళ్లే విద్యార్థులకు ఎంతో ఇబ్బంది పడ్డారని అన్నారు .రోడ్డు పనులు వెంటనే పూర్తిచేయా లని చాలా సార్లు ధర్నాలు చేయడం జరిగిందన్నారు. ఇదే విషయమై కలెక్టర్, ఎమ్మెల్యేలకు ఎన్నిసార్లు తెలియజేసిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని నేటికి ఎలాంటి పురోగతి లేదని అన్నారు. కోట కొండ డబుల్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించి రోడ్డు ను పూర్తి చేయాలని లేని పక్షం లో అదే రోడ్డు పై బైఠాయించి ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని, ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోట కొండ గ్రామసర్పంచ్ ఈద్గి వెంకట్రాములు గౌడ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుల్యుంచే శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేపూర్ రాములు, గ్రామ్ ఉపసర్పంచ్ చేనప్ప యాదవ్, బీజేపీ మండల ప్రధానకార్యదర్శి సాక ప్రవీణ్, నాయకులు చెందులాల్, వరంగల్ చంద్ర శేఖర్, వెంకటయ్య , గొల్ల చేనప్ప పాల్గొన్నారు.

## ఎంపి నిధులతో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ మంజూరు



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** ఎంపీ డీకే అరుణ నారాయణపేట పట్టణం 1వ వార్డుకు మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ మంజూరు చేశారు. వార్డులో కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో మహిళా సంఘాలు, ఇతర వార్డు అత్య వసర అంశాలపై సమావేశం ఏర్పాటు చేసుకునేందుకు మహిళలు ఇబ్బందులు పడ్డారు.. ఈ మేరకు వార్డు మాజీ కౌన్సిలర్ అనూష రఘు ఆవిషయాన్ని ఎంపీ డీకే అరుణ దృష్టికి తీసుకవ చ్చారు.వెంటనే స్పందించిన ఎంపీ డీకే అరుణ ఒకటవ వార్డులో మల్టీపర్పస్ కమ్యూ నిటీ హాల్ మంజూరు చేశారు. దీంతో మంగళవారం వార్డులో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు కోసం భూమి పూజ నిర్వహించారు. ఈ సంద ర్భంగా తాజా మాజీ కౌన్సిలర్ అనూశా రఘు,వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా గతంలో కేంద్ర పథ కంలో భాగంగా మహిళాభి వృద్ధి శిశు సంక్షమ శాఖ ద్వారా బాల సదనం, వయో వృద్ధుల గృహం వార్డులో ఏర్పాటు అయినా విషయాన్ని గుర్తు చేశారు.

## మదనపురం సర్పంచ్‌ను సన్మానించిన మార్కెట్ కమిటీ పాలకవర్గం



**మదనపురం సూర్య:** మదనపురం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో మదనాపురం పట్టణ నూతన సర్పంచ్ శారద రామకృష్ణను సన్మానించిన మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగా ప్రశాంత్ ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ అందజేత



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండలంలోని నేరేడగం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ దాసరి వెంకటమ్మ స్పోర్ట్స్ కిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని, శారీరక దృఢత్వాన్ని పెంచడంతోపాటు మానసిక ఉల్లాసానికి దారితీస్తుందన్నారు. కాబట్టి విద్యార్థులు చదువు తోపాట క్రీడల్లో కూడా రాణించాలని పేర్కొన్నారు. విద్యార్థులందరూ క్రీడల్లో రాణించి జిల్లా , రాష్ట్రస్థాయిలో ఎంపిక కావాలని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు. విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్అందించిన సందర్భంగా గ్రామ సర్పంచ్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎం రవిరాజా, వార్డు సభ్యులు డి ప్రకాష్, వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్, ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవఖానను తనిఖీ చేసిన తహసిల్దార్ కే ఎల్లన్న






**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశాల మేరకు తహసిల్దార్ ఎల్లన్న మంగళ వారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా తహసిల్దార్ రోగుల ఓపీ రిజిస్టర్ సిబ్బంది మూమెంట్ అటెండెన్స్ రిజిస్టర్ ప్రసూతి వ్యాక్సిన్ మందుల గదులను పరిశీలించారు దవాఖానలో నాణ్యమైన మందులు వైద్యం అందిస్తున్నారా లేద అని రోగులను అడిగి తెలుసు కున్నారు రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సరైన వైద్యం అందించాలని వైద్య అధికారి శిరీష ను తహసీల్దార్ సూచించారు. తహసిల్దార్ వెంట మండల గిర్దవర్ లు తిరుపతి మహమ్మద్ అమేర్ పాల్గొన్నారు.

# ముగిసిన పిల్లల జాతర

### - ఆటో పాటల కేరింతల ఆనందంలో మునిగితేలిన బాలలు







**పాలమూరు సూర్య న్యూస్:** పిల్లలమర్రి బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజులపాటు జరిగిన బాలోత్సవం 4వ పిల్లల జాతర మంగళవారం విజయవంతంగా ముగిసింది. స్థానిక అప్పనపల్లి బృందావన్ గార్డెన్ విద్యార్థులు, పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిండిపోయింది. అందెశ్రీ వేదికపై ఏర్పాటు చేసిన జానపద నృత్యంపోటీల్లో పిల్లలు ప్రదర్శించిన రైతు జీవిత గాథ, తెలంగాణ సంస్కృతిలో భాగమైన బోనాలు, ఎల్లమ్మ,లంబాడా నృత్యం, మందులోడా మాయలోడా, చూడ చక్కని తల్లి చుక్కల్లో జాబిల్లి పల్లె గొప్పదనం, కష్టసుఖాలను తెలియజేసే నృత్య రూపకాలతో దద్దరిల్లింది. శాస్త్రీయ నృత్య వేదికలో తందనాన బల తందనాన అంటూ సాగిన పాటకు బాలికల హావ భావాలు ఆహుతుల్ని కట్టిపడేశాయి. మద్యం వల్ల కలిగే అనర్థాలు, చదువు ఆవశ్యకత, ప్రకృతి సంపద, మొక్కలు నాటాలని లగునాటిక, ఉపన్యాసాల తో ఆకట్టుకున్నారు. ఇష్టమైన వ్యక్తులు దేవతలను కొలుస్తూ అడుగుల, గంతులేస్తూ సాగిన కోలాటం ఎంతో ఆకట్టుకుంది. పల్లె, పట్నం, పొలాలు, ఎడ్ల బండ్లు, జంతువులు, చేతివృత్తులను కళ్ళకు కట్టినట్టు అప్పటికప్పుడే చేతులతో తయారుచేసిన మట్టి బొమ్మలు ఆహుతుల్ని అబ్బుర పరిచాయి. సైన్స్ ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పండుగ వాతావరణంలో జరిగిన బాలోత్సవానికి అతిథులు, ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తాయి.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

- **అప్పాయి పల్లి సర్పంచ్ విజయ కృష్ణ**
- **పొదుపు చేసుకొని తమ జీవితాన్ని సుఖమయం చేసుకోవాలి**
- **ఎంసి తండా సర్పంచ్ నిరంజన్**





**లింగాల, సూర్య న్యూస్:** మహిళలను ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అప్పాయిపల్లి సర్పంచ్ విజయ కృష్ణ సూచించారు. పొదుపు చేసుకొని తమ జీవనాన్ని సుఖమయం చేసుకోవాలని యంసి తాండ సర్పంచ్ నిరంజన్ అన్నారు. మంగళవారం అప్పాయిపల్లి గ్రామసర్పంచ్ విజయకృష్ణ, ఉప సర్పంచ్ వెంకటయ్యలకు గ్రామ సంఘం అధ్యక్షలు, కార్యదర్శి, కోశాధికారి, గ్రామ చిన్న సంఘాల సభ్యులు వివోఎ చెన్నయ్య ,సిసి చందూలాల్ సన్మానించారు. అదేవిధంగా ఎంసీతాండలో సర్పంచ్ నిరంజన్ ను గ్రామ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షలు, కార్యదర్శి కోశాధికారి,సభ్యులు, వివోఎ కృష్ణ, సిసి చందూలాల్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయకృష్ణ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలవాలని అన్నారు. మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మహిళలను పొదుపు సంఘాల్లో భాగస్వాములను చేసి సంఘాలను బలోపేతం చేసి ఆర్థిక పరిపుష్టి సాధించాలని అన్నారు. ఎం సి తాండ సర్పంచ్ నిరంజన్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారికత కోసం సంఘాలను బలోపేతం చేసుకుంటూ పొదుపు చేసుకుని తమ జీవితాన్ని సుఖమయం చేసుకుంటూ ఎదగాలని అన్నారు.మహిళలను చైతన్య పరుచుతూ వారి జీవితాలలో వెలుగు తెచ్చేందుకు మహిళా సంఘాలు కృషి చేయాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం తద్వారా సమాజం పురోభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసి చందులాల్ పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ (రెవిన్యూ)



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ హన్వాడ మండల కేంద్రంలో గల మాత్మ జ్యోతిరావు పూలే బిసి బాలికల రెసిడెన్షియల్ విద్యాలయాన్ని పరిశీలించడం జరిగింది. ఉదయం బాలికలు అందరూ కలిసి టిఫిన్ చేస్తుండడం చూసి వాడితో పాటే టిఫిన్ చేయడం జరిగింది. టిఫిన్ ఏవిధంగా ఉంది అని తెలుసుకోవడం మరియు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థి నీళ్లతో ముచ్చటిస్తూ టిఫిన్ చేయడం జరిగింది అక్కడే పక్కనే ఉన్న వంటగదిని పరిశీలించడం జరిగింది. అలాగే నిత్యవసర సరుకులు ఉంచు గదిని పరిశీలించడం జరిగింది అక్కడ చింతపండు మంచి నూనె కూరగాయలు ఒక్కొక్కటి పరిశీలించడం జరిగింది. పదవ తరగతి క్లాస్ రూమ్ లోకి వెళ్లి పరీక్షలు దగ్గర పడుతుండడంతో మానసికంగా పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలనే సూచనలు విద్యార్థినిలకు ఇవ్వడం జరిగింది ఎప్పటికీ అప్పుడు సందేహాలను పరిష్కరించుకోవాలని అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని విద్యార్థినీలకు సూచించడం జరిగింది.

# ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ గా బాధ్యతలు తీసుకున్న రమేష్ బాబు.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ గా జూలూరు రమేష్ బాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు సిద్ధ వెంకట సూర్య ప్రకాష్ రావు నుండి నియామక పత్రం అందుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో కొనసాగుతున్న వాసవి క్లబ్ సేవలను బలోపేతం చేసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజంలోని అన్ని వర్గాలకు సేవలు అందించే విధంగా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతామన్నారు. వివిధ దేశాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలలో సేవలు కొనసాగుతున్నవని చెప్పారు. ఎన్నో అవార్డులు సాధించి సేవలకు వన్నెతెచ్చిన ఘనత వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ది అని ఆయన అన్నారు. సైనికుల సంక్షమం నిధి కోసం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గవర్నర్ జిష్ణుదేవ్ శర్మకు రూ.25 లక్షల చెక్కు అందించామన్నారు.ఈ సంవత్సరం నూతన అధ్యక్షని ఆధ్వర్యంలో విభిన్న కార్యక్రమాలు చేపట్టి సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీస్తుల్లి అవార్డులు సాధించే దిశగా ప్రణాళిక ప్రకారం పని చేస్తామని జూలూరు రమేష్ బాబు, రాజేశ్వరి దంపతులు తెలిపారు. సందర్భంగా రమేష్ బాబు దంపతులను పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## నియమనిష్ఠలతో శివ దీక్ష చేపట్టాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** శ్రీశైల మల్లికార్జున స్వామి శివ మాలధారణ చేపట్టిన స్వాములు మాలధారణ నియమనిష్ఠలతో చేపట్టాలని గురుస్వామి రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం తెల్లవారుజామున నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామం లో అన్ని శివాలయంలో శివలింగానికి అభిషేకము తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి మంగళహారతిచేశారు. అనంతరం గురుస్వాముల ఆధ్వ ర్యంలో 100 మందిశివ స్వాములు శివ మాలధారణ చేపట్టారు. అప్పంపల్లి షేర్న పల్లి తిరుమలాపురం తండా అప్పిరెడ్డిపల్లి నుంచి స్వాము ల పెద్ద సంఖ్యలో వచ్చి మాల ధారణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గురు స్వామి రాజ్ కుమార్ మాట్లాడుతూ శివమాలధారణ చేపట్టిన స్వాములు మండల దీక్ష 51 రోజులు, 42రోజు కఠోర దీక్ష చేపట్టాలని అన్నారు. శివ మాల ధారణ చేపట్టడంతో జాజాపూర్ గ్రామంలో శివనా మ స్మరణతో మార్మోగుతోంది. మాలధారణ చేపట్టిన శివ స్వాములు నియమనిష్టలతో దీక్ష చేపట్టి శ్రీశైల మల్లికార్జున స్వామి సన్నిధికి ప్రతి ఏడాది పాదయాత్రన తరలి వెళ్తారు. గ్రామంలోని శివాలయంలో ప్రతినిత్యం శివుడికి అభిషేకం అలంకరణ చేపట్టి శివ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అంతేకా కుండా ప్రతి సంవత్సరం గురు స్వామి ఆశీస్సులతో శివ దీక్షను భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ శివరాత్రి రోజున స్వామివారికి ఇరుము డిని సమర్పించి తమ కోరికల ను నెరవేర్చుకుంటున్నారని గురుస్వామి తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పాదయా త్రన స్వామి వారిని దర్శించు కోవడం జరుగుతుందని తెలిపారు ప్రతినిత్యం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వ హిస్తూ స్వామి వారి ఆశీస్సు లు శివమాలధరణ భక్తులు పొందుతున్నారని గురు స్వామి తెలిపారు ఈ కార్య క్రమంలో శివ గురు స్వాములు శివ స్వాములు పాల్గొన్నారు.

## నూతన గ్రంథలయ భవనానికి శంఖుస్థాపన



**కోస్గి సూర్య న్యూస్:** గ్రంథలయ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. మంగళవారం కోస్గి పట్టణంలో నూతన గ్రంథలయ భవనానికి కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డి భూమి పూజ నిర్వహించారు. సుమారు కోటి రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న గ్రంథలయ భవనం రోడ్డు నిర్మాణములో తొలగించనున్న నేపథ్యంలో కొత్త గ్రంథలయ భవనం నిర్మాణం చేయడం జరుతుందన్నారు. పాఠకులను దృష్టిలో పెట్టుకుని నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. ఈసందర్భంగా కడా అధికారి వెంకట్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, గ్రంథలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజ్జు రాములు, కోడిగంటి హరి, తుడుం శ్రీనివాస్, భానునాయక్, మాస్టర్ శ్రీనివాస్, ఓంప్రకాశ్, బిజ్జారం సర్పంచ్ విద్యాసాగర్, రాములు, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు..



**కోస్గి సూర్య న్యూస్:** కొడంగల్ నియోజకవర్గం కోస్గి మున్సిపాల్ కేంద్రంలోని 9, 14 వార్డులకు చెందిన పలువురు మండల బీఆర్ఎస్ నాయకులు వెంకట్ నర్సిములు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. కోస్గి పట్టణానికి చెందిన ఎదిరే శివకుమార్, మన్నె రామ కృష్ణ, పశం అభితేజ్, పున్నం నరేష్, నర్సింలు, పాశం శ్రీనివాస్, కుర రవి, దస్తరం సాయిలు, పృట భారత్, వెంకట్రాములు, ప్యాట శ్రీను మరియు పలువురు 25 మంది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గారి సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోస్గి పట్టణం నుండి పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరడం బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి పార్టీలో చేరడం జరిగిందన్నారు. నరేందర్ రెడ్డి నాయకత్వంలో పార్టీలో పని చేసేందుకు ఉత్సహంతో రెండు వార్డులకు చెందిన యువకులు పార్టీ కండువాలు కప్పుకున్నారని బీఆర్ఎస్ నాయకులు వెంకట్ నర్సిములు తెలిపారు. రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముందుకు వెళ్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోస్గి మున్సిపల్ నాయకులు కోనేరు సాయప్ప, మాధవరెడ్డి, వెంకట్ రాములు, కోట్ల మైపాల్, మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

**- ట్రాన్స్కో ఎఈ అప్పలనాయుడు**





**లింగాల, మేజర్ న్యూస్ :** విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ట్రాన్స్కో ఏఈ అప్పలనాయుడు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎంసీతాండ, అప్పాయిపల్లి గ్రామాలలోని వార్డులలో తిరిగుతూ రోడ్డు వెంబడి ఉన్న విద్యుత్ పోల్స్ లను పరిశీలించారు. ఆయా గ్రామాల సర్పంచులు నిరంజన్, విజయకృష్ణలు తమ తమ గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలను ఎఈ దృష్టికి తెచ్చారు. ఎంసీ తాండ గ్రామంలో సర్పంచ్ నిరంజన్ మాట్లాడుతూ రోడ్డుపై ఉన్న స్తంభాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కాబట్టి రోడ్డుపై ఉన్న స్తంభాలను తొలగిస్తూ రోడ్డు ప్రక్కగా లైన్లను మార్చాలని, గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా అప్పాయి పల్లి లో జరిగిన సమావేశంలో సర్పంచ్ విజయకృష్ణ మాట్లాడుతూ అగ్రికల్చర్ లైన్తో సంబంధం లేకుండా ప్రత్యేకంగా గ్రామానికి వీధిలైన్ల కోసం సపరేట్ గా కనెక్షన్ ఇవ్వాలని ఏఈకి కోరుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎఈ అప్పలనాయుడు మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో నెలకొన్న లూజు వైర్లను సరి చేయడంతో పాటు రోడ్డు వెంబడి నెలకొన్న విద్యుత్ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్టు వెల్లడించారు. విద్యుత్శాఖపై నమ్మకాన్ని మరింత పెంచే విధంగా క్షత్రస్థాయి ట్రాన్స్కో సిబ్బందితో కలిసి గ్రామాలలో పర్యటించి వినియోగదారులకు విద్యుత్ సేవలను మెరుగుపరచడం పై దృష్టి సారించినట్లు తెలిపారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించడానికి చర్యలు చేపట్టామన్నారు. ముఖ్యంగా కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలను మార్చుతున్నట్టు తెలిపారు. రోడ్డు దారి మధ్యలో విద్యుత్ స్తంభాలను తొలగించడం, ప్రజలకు అసౌకర్యంగా ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు ప్రాధాన్యత క్రమంలో మార్చడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతలలో పిఆర్టియు, టిఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**ఉప్పునుంతల, సూర్యన్యూస్:** పిఆర్టియు టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ఆవిష్కరణ కార్యక్రమం మండల విద్యావనరుల కేంద్రం ఉప్పునుంతలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్కర్నూల్ జిల్లా గౌరవాధ్యక్షులు సభావట్ బిచ్యా నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులుగా ఉప్పునుంతల మండల విద్యాధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం. మల్లికార్జున్, రాష్ట్ర కార్యదర్శి అజ్మతుల్లా పాల్గొని ఉపాధ్యాయుల హక్కులు, విద్యా వ్యవస్థ బలోపేతానికి పిఆర్టియుటిఎస్ చేస్తున్న సేవలను ప్రశంసించారు. వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని, విద్యాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు శ్రీనివాసులు, గోపి, ఉప్పునుంతల మండల అధ్యక్షులు అమీర్ పాషా, ప్రధాన కార్యదర్శి కడుకుంట్ల రాజవర్ధన్ రెడ్డి, మండల బాధ్యులు రామచంద్రా రెడ్డి, సంఘ సీనియర్ సభ్యులు రాములు, శ్రీనివాసులు, శ్రీధర్, బాలకృష్ణ, శ్యామల గౌరి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం



**దేవరకద్ర సూర్య న్యూస్ :** రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా కౌకుంట్ల గ్రామ ప్రజలు, యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన దేవరకద్ర పోలీసులు. మంగళవారం రోజు కౌకుంట్ల మండల కేంద్రంలో రోడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో ప్రజలు, యువతను ఉద్దేశించి స్థానిక ఎస్సై బి.నాగన్న మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, మైనర్లు వాహనాలు నడపరాదని, ఓవర్ స్పీడ్ గా వెళ్లకూడదని అదేవిధంగా ఫోర్ వీలర్ వాహనదారులు సిట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, సిగ్నల్ జంపింగ్ చేయకూడదని అవగాహన కల్పించారు. డ్రైవింగ్లో తప్పిదాల వల్ల ప్రతి సంవత్సరం ప్రమాదాల్లో వేలమంది చనిపోతున్నారని, మరి ఎంతోమంది అంగవైకల్యం బారిన పడుతున్నారని, దీంతో వారి వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు నెలకొన్నాయి అందుచేత ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ గమ్య స్థానాలకు చేరుకుని, కుటుంబ సభ్యులతో సుఖంగా జీవించాలని తెలిపారు.

# జీవితంపై విరక్తి చెంది ఇద్దరు పిల్లలను చంపి తండ్రి సూసైడ్

**- ఇద్దరు పిల్లలను కోయిల్సాగర్ కాల్వలో పడేసిన (తండ్రి)**

**- భార్య కాపురానికి రావడం లేదని ఘాతుకం..**






**మరికల్ సూర్యన్యూస్:** ఓతండ్రి ఇద్దరు పిల్లలనుఅత్యంత కర్కషంగా హతమార్చి తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్ ఘటన నారాయణపేట జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల సమాచారం మేరకు.. మరికల్ మండల పరిధిలోని తేలేరు గ్రామానికి చెందిన శివరాములు దంపతులకు రిత్విక (8), చైతన్య (5) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా, భార్య గతంలోనే విడాకులు ఇవ్వగా శివరాములు పిల్లలతో కలిసి ఉంటున్నాడు. ఈ క్రమంలోనే పిల్లలకు క్రిమిసంహారక మందులు తాగించినట్లుగా సమాచారం. పిల్లలు త్వరగా చనిపోకపోవడంతో కోయిల్ సాగర్ కాలువలోని తీస్కుల్లి కర్కశంగా తొక్కి చంపేసినట్లుగా తెలుస్తోంది. అనంతరం శివరాములు కూడా క్రిమిసంహారక మందు తాగినప్పటికీ ప్రాణాలు పోకపోవడంతో సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చివరకు చావలేక.. బతకలేని పరిస్థితులలో శివరాములు జరిగిన విషయాన్ని తెల్లవారుజామున గ్రామస్తులకు తెలిపాడు. ఈ సమాచారాన్ని పోలీసులకు తెలుపగా అక్కడికి మరికల్ సీఐరాజేందర్ ఎస్సై రాములు పోలీసులతో కలిసి పిల్లలను పడేసిన కోయిల్ సాగర్ కాలువ వద్దకు చేరుకున్నారు. అనంతరం పిల్లలను బయటకు తీయగావారు అప్పటికే మృతిచెందారు. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో ఉన్న శివరాములుకు మెరుగైన వైద్యం కోసం మహబూబ్ నగర్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాము పేర్కొన్నారు.

## కోడ్ ముగిసిన తొలగని ముసుగు

### అధికారులు స్పందించాలని కోరుతున్న : రాములు యాదవ్



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో గత సం.రశీ డిసెంబర్ 14 లో స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిశాయి.కానీ జిల్లాలోని అనేక మండలలో, గ్రామాలలో వివిధ పార్టీల నాయకుల విగ్రహాలకు ముసుగు వేసిన అధికారులు కోడ్ ముగిసిన నేటికి విగ్రహాలకు ముసుగు తియ్యకపోవడం ఏంటి అని వివిధ పార్టీల నాయకులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి నాయకుల విగ్రహాలకు ముసుగు తియ్యాలని డిమాండ్ చేస్తూ,నాయకుల విగ్రహాలకు ముసుగు తియ్యని అధికారుల పై చర్యలు తీసుకోవాలని టీడీపీ సీనియర్ నాయకులు రాములు యాదవ్,ఇతర నాయకులు కోరుతున్నారు.

## చేప పిల్లల పంపిణీ



**కోడేరు, సూర్యన్యూస్ :** మండల పరిధిలోని కొండ్రావుపల్లి గ్రామంలో తుర్కొని చెరువు (ఊర చెరువు)లో గ్రామ ఉపసర్పంచ్ ఎల్లాల సత్యమ్మ మరియు వార్డు సభ్యులు మంగళవారం చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండ్రావుపల్లి గ్రామంలో తుర్కొని చెరువు (ఊర చెరువు)లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో వచ్చిన ఉచిత చేప పిల్లలను మంగళవారం గ్రామ ఉపసర్పంచ్ ఎల్లాల సత్యమ్మ వదిలినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జనరల్ సెక్రటరీ మన్నెమోని పుల్లయ్య, వార్డు సభ్యులు మారేడు కోటేశ్వర్, కొమ్ము బాలపీరు, నివేణి ఆంజనేయులు, పుట్ట అర్జున్, జక్కుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండలం శివార్ తండాలో ఇటీవల అమర్ సింగ్ అనే యువకుడు మృతి చెందాడు. అతడి కుటుంబానికి మంగళవారం తోటి స్నేహితులు కుటుంబానికి అండగా ఉంటామని తండాలోని బాల్యమిత్రులు ప్రభుత్వ ఉద్యోగులు తమ వంతు సహాయంగా అమర్ సింగ్ కుటుంబానికి 14,500 రూపాయలను మృతుడు అమర్ సింగ్ భార్యకు అందజేశారు. మృతడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన వారిలో లక్ష్మణ్, లకిరాం, హనుమంతు, సీతారాం, ధర్మ, కృష్ణ, ప్రశాంత్, బిక్య, వికాస్ రామ్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## నలుగురికి కుక్క కాటు



**తెలకపల్లి సూర్యన్యూస్:** మండలకేంద్రంలో మంగళవారం ఓ పిచ్చికుక్క నలుగురు వ్యక్తులపై దాడి చేసి కరిచి పెట్టింది, స్థానికులైన మహేష్, వెంకట లక్ష్మయ్య, వేరే గ్రామాలకు చెందిన మరో ఇద్దరు వ్యక్తులపై దాడి చేసి పిక్కలను కరిచింది, బాధితులు వెంటనే స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందారు స్థానికంగా పెరిగిపోయిన కుక్కల బెడదను నివారించాలని వార్డు మెంబర్ ఎల్ల స్వామి అధికారులను కోరారు.

## కేంద్రమంత్రిని కలిసిన దివాకర్ గౌడ్.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కేంద్ర హోం సహాయక శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ను మంగళవారం బిజెపి యువ నాయకులు బొల్లం దివాకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాబోయే స్థానిక ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికల్లో యువతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి క్షేత్ర స్థాయిలో తీసుకెళ్ళాలని సూచించినట్లు దివాకర్ గౌడ్ తెలిపారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**సూర్య, వనపర్తిప్రతినిధి:** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా వనపర్తి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సైదులు, ఈడీఏఆర్ డిస్ట్రిక్ మేనేజర్ మురళీ కృష్ణలు పాల్గొని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించి,వారిచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉపాధ్యాయులు అధికారులను సన్మానించారు.

## దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన




**మల్లకల్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాలజిల్లా మల్లకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాలను అధికారులు పరిశీలించారు. ఆర్థిక పునరావాస పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి చేకూర్చేందుకు ఈ ప్రక్రియ చేపట్టినట్లు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వాసంతి, జూనియర్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన డాక్టర్ భీమయ్య



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** కాకర్ల సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో నూతన సంవ త్సర క్యాలెండర్ ను అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి అధ్యక్షుడు డాక్టర్ కాకర్ల భీమయ్య అయ్యప్ప స్వాములతో కలిసి ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాకర్ల సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో గత పది సంవ త్సరాల నుండి ఎన్నో సామా జిక కార్యక్రమాలు చేపడు తున్నట్లు తెలిపారు. అదే విధంగా నిరుపేద మహిళల వివాహానికి ఆర్థిక సాయంతో పాటు తాళిబొట్లను అందిం చడం జరిగిందని అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో క్రీడా కారులకు క్రీడలను కాకర్ల సురేష్ సేవా సమితి ఆధ్వ ర్యంలో క్రికెట్ పోటీలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తు న్నామని అన్నారు అదేవి ధంగా వేసవికాలంలో కాకర్ల సురేష్ సేవా సమితి ఆధ్వ ర్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణానికి వచ్చే ప్రజలకు పేట పాత బస్టాండ్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరు స్తున్నామని ఆయన పేర్కొ న్నారు కాకర్ల సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో సామాజి క సేవలతో పాటు ఎన్నో కార్య క్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్ర మంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండల కేంద్రంలో ఎర్ర పెద్ద నర్సింలు అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.వీరిది పూర్తిగా నిరుపేద కుటుంబం కాబట్టి అంత్యక్రియలకు ఖర్చులకోసం ఆర్థిక సహాయం చేసి బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో పాలమూరు జిల్లా అంబేద్కర్ ఇజం గ్రూపులోనీ సభ్యులు స్పందించి అందరి సహకారంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి నర్సింలు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి 10 వేల రూపాయలు మృతుడి భార్యకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ ఉపసర్పంచ్ గుముడాల చెన్నయ్య,మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపిటిసి ఆశన్న, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ జంగల్ల వెంకటయ్య, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోరు కృష్ణయ్య, మాజీ ఎస్ఎంసి చైర్మన్ చిట్లపల్లి నాగేష్,గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య, అంచన్పల్లి మాజీ సర్పంచ్ కొప్పుల మాసయ్య నర్సింలు, చెన్నప్ప, బాలయ్య, రాంచందర్, కేశవులు, నరసయ్య భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐజ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిగా ఎం. భాస్కర్ ఎన్నిక



**ఐజ సూర్య న్యూస్ :** ఐజ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన అధ్యక్షుడి ఎన్నిక కార్యక్రమం స్థానిక జములమ్మ దేవాలయం ఆవరణలో ఘనంగా జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ పర్యవేక్షణలో ఈ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ పడిన ఎం. భాస్కర్ తన ప్రత్యర్థి బాలరాజుపై 10 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ, సంఘం బలోపేతానికి మరియు నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి నూతన కార్యవర్గం అంకితభావంతో పనిచేయాలని కోరారు. తన గెలుపుకు సహకరించిన సభ్యులందరికీ, జిల్లా నాయకత్వానికి ఎం. భాస్కర్ కృతజ్ఞతలు తెలుపుతూ, కుల బాంధవుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు మరియు కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్ల డే



**దామరగిద్ద సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశం లో ఆశా కార్యకర్తలకు మరియు ఆరోగ్య సిబ్బందికి క్షయ, కుష్టు, నిమోనియా, వ్యాధులు గురించి అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాలలో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి చికిత్స నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు తీసుకొని రావాలని అలాగే ఆశా కార్యకర్తలు గృహ సందర్శన లో భాగంగా ప్రతి ఒక్కరికి శరీరం పైన రాగి రంగు మచ్చలు మరియు స్పర్శ లేని మచ్చలు, కనురెప్పలు ఉడిపోవడం లాంటి లక్షణాలు ఉన్నచో వెంటనే ఆరోగ్య కేంద్రం కు తీసుకొని వచ్చి చికిత్స చేయించుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. అలాగే క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారు అంటే రెండు వారాల నుండి దగ్గు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం దగ్గినప్పుడు కళ్ళే రావడం లాంటి లక్షణాలు ఉన్నవారిని ఆరోగ్య కేంద్రం లో పరీక్షలు జరిపించి చికిత్స అందించాలని అవగాహన కల్పించారు.ఇట్టి కార్యక్రమం లో డా. హరిచందన, డాక్టర్ అమీర్ సోహెల్, డాక్టర్ ప్రవంతి, డాక్టర్ అంబికా, ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకుడు వెంకటేష్, కిష్టమ్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ



**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని కుసుమూర్తి లోని అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ మోనేష్ పాల్గొన్ని చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సర్కార్ పాఠశాలతో సమానంగా అంగన్వాడి కేంద్రాల చిన్నారులకు ఏకరూప దుస్తులు అమలు చేయడం శుభ పరిణామం అన్నారు. చిన్న పిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్వాడీ టీచర్లే తల్లి వంటి వారన్ని పిల్లలను ప్రేమగా చూసుకుంటూ ప్రాథమిక విద్యను అందించడంలో టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలఅబశ్రీశ్రీని, సెంటర్లో మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇలా దుస్తులు అందించటం వలన పిల్లల్లో సమానత్వం, ఆత్మవిశ్వాసం పెంచడంతో పాటు హాజరు శాతం మెరుగుపరుతుందన్నారు. కాబట్టి పిల్లల్లో క్రమశిక్షణ, చక్కటి నడవడిక నేర్పించే విషయంలో అంగన్వాడీ టీచర్లు మరింత బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, అంగన్వాడీ టీచర్ లీలావతి, చిన్నారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా సంగన మోని బంగారు బాబు ఎన్నిక



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన సంగన మోని బంగారు బాబు రెండవసారి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. జనవరి 3, 4, 5 తేదీలలో శంషాబాద్‌లో నిర్వహించిన ఏబీవీపీ 44వ రాష్ట్ర సభలో రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శులు మరియు అఖిల భారత విద్యార్థి పరిషత్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఆయనను రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సంగన మోని బంగారు బాబు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రెండవసారి అవకాశం కల్పించిన నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. విద్యార్థుల హక్కులు, సమస్యల పరిష్కారానికి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిరంతరం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు.

## బుద్ధారంలో డయాబెటిక్ రెటినోపతి ప్రోగ్రాం



**గోపాలపేట సూర్య:** మండలపరిధిలోని బుద్ధారం గ్రామంలో జిల్లా వైద్యాధికారి ఆదేశానుసారం డయాబెటిక్ రెటినోపతి ప్రోగ్రాం నిర్వహించినట్లు డాక్టర్ కృష్ణకుమారి డాక్టర్ చాంద్ ఫాష తెలిపారు మధుమేహ వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ దృష్టి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ షుగర్ పేషెంట్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సిద్ధ గౌడ్ దాక్య నాయక్ ఎం పి హెచ్ ఈ ఓ నాగమణి సూపర్వైజర్ హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదనాపురం నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధలు చేపట్టిన జగదీశ్వర్



**మదనాపురం సూర్య:** జిల్లాలో పోలీసు శాఖలో బదిలీ లో భాగంగా మదనాపురం పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన జగదీశ్వర్ జిల్లా పోలీస్ శాఖలో భాగంగా మదనాపురం పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై శేఖర్ రెడ్డి వనపర్తి జిల్లా కు బదిలీ అయ్యారు. నూతన ఇన్స్పెక్టర్గా బాధలు చేపట్టిన జగదీశ్వర్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు.

## దశాబ్దాల కల సాకారానికి అడుగులు ఆత్మకూరు-గద్వాల తాత్కాలిక రహదారి



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు నుంచి గద్వాల వెళ్లాలంటే ఇప్పటివరకు జూరాల ప్రాజెక్టు మీదుగా దాదాపు 33 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వచ్చేది. ఈ కారణంగా ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆత్మకూరు ప్రజల దశాబ్దాల కలను సాకారం చేసే దిశగా క్రీడలు, మత్స్యశాఖ మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి సారధ్యంలో సాగుతున్న ఈ అభివృద్ధి పనుల ఫలితంగా ప్రస్తుతం జూరాల ప్రాజెక్టు మీదుగా బైకులపై గద్వాల వరకు వెళ్లి వచ్చే అవకాశం ఏర్పడిందని తెలిపారు. ఇది ఆత్మకూరు ప్రాంత ప్రజలకు ఎంతో ఊరట కలిగించే పరిణామమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రహదారి పనులను మరింత వేగంగా పూర్తి చేసి, గద్వాలకు ఇంకా తక్కువ సమయంలో, సురక్షితంగా చేరుకునే విధంగా అన్ని సౌకర్యాలతో పనులు పూర్తిచేస్తామని మంత్రి స్పష్టం చేసినట్లు నాయకులు వెల్లడించారు. ఆత్మకూరు ప్రజల చిరకాల కోరికను నెరవేర్చడమే లక్ష్యంగా ఈ రహదారి పనులు ముందుకు సాగుతున్నాయని, ఇవి పూర్తయితే ఆత్మకూరు–గద్వాల మధ్య వాణిజ్యం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, విద్యా మరియు వైద్య అవసరాలకు గణనీయమైన మేలు జరుగుతుందని తెలిపారు. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు ఖర్చు కూడా తగ్గి, ప్రాంత అభివృద్ధికి ఈ రహదారి కీలక మైలురాయిగా నిలుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రహమతుల్లా, నాయకులు పరమేష్, నల్గొండ శ్రీనివాసులు, తులసి రాజు యాదవ్, గాలిపంపు శ్రీనివాసులు, అక్షర స్కూల్ దామోదర్ తదితరులు పాల్గొని పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సాగుతున్న ఈ అభివృద్ధి పనులు నిర్ణీత కాలంలో పూర్తయ్యేలా అందరూ సహకరించాలని నాయకులు కోరారు.

## క్షయ నిర్ధారణ,రెటినోపతి స్క్రీనింగ్ వీలైనంత ఎక్కువమందికి నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** జిల్లాలో క్షయ(టీ బీ) వ్యాధి నిర్ధారణ స్క్రీనింగ్ తో పాటు, రెటినోపతి స్క్రీనింగ్ వీలైనంత ఎక్కువమందికి నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వైద్యశాఖ అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ మధుమేహ ঃదృష్టిঃ కార్యక్రమంలో భాగంగా డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు నిర్వహిస్తున్న రెటినోపతి స్క్రీనింగ్ పురోగతిని అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో ఉన్న 19 వేల మంది డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు ఈ కార్యక్రమంలో స్క్రీనింగ్ చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇప్పటివరకు రెటినోపతి స్క్రీనింగ్ ద్వారా దృష్టిలోపం కలిగి ఉన్న అనుమానితులకి ట్రీట్మెంట్ ఇవ్వాలని సూచించారు.ఏప్రిల్ చివరినాటికి ప్రతి ఒక్క డయాబెటిస్ ఉన్న వ్యక్తికి రెటినోపతి స్క్రీనింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా జిల్లాలో డోర్ టు డోర్ క్షయ వ్యాధి నిర్ధారణ స్క్రీనింగ్ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.వీలైనంత ఎక్కువమందికి టీబి స్క్రీనింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ప్రతిరోజు 100 మందికి టీబీ ఎక్స్రే పరీక్షలు చేయాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో ఇప్పటికే నిర్ధారణ అయిన 584 మంది క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు కూడా ఎక్స్రే నిర్వహించాలని తెలియజేశారు.ఇక జిల్లాలో గర్భిణీల రిజిస్ట్రేషన్ల (ఏ ఎన్ సీ ) సంఖ్య కొన్ని మండలాల్లో తగ్గినట్లు నివేదికలు చెబుతున్నాయని, ఆయా మండలాల్లో క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి పై ఆశాలు, ఏఎన్ఎం లతో సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు.అదేవిధంగా జిల్లాలో నవజాత శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.దాంతోపాటుగా పీహెచ్సీలలో ప్రసవాల సంఖ్యను పెంచడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వ దవాఖానాలపై నమ్మకం పెంచాలని సూచించారు.మెడికల్ ఆఫీసర్లు రాబోయే నెలలో ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీల డేటాను తీసుకుని ముందుగానే వారితో సంప్రదింపులు చేయాలని, తద్వారా వారు పిహెచ్సి కి వచ్చి డెలివరీ చేయించుకునే విధంగా చొరవ తీసుకోవాలన్నారు.ఇక జిల్లాలో సి సెక్షన్ డెలివరీ రేట్ ఎక్కువగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రులపై అధికారులు నిఘా ఉంచాలని సూచించారు.ఆయా ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను కూడా సి సెక్షన్ చేస్తున్నట్లు తేలితే నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాలన్నారు.ఇక జిల్లాలో నవజాత శిశువులకు సకాలంలో అన్ని రకాల టీకాలను అందజేయాలని వైద్యాధికారులకు సూచించారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### - జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ఎలాంటి తప్పిదాలు లేని తుది ఓటరు జాబితా రూప కల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో పురపాలక తుది ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదన పు కలెక్టర్ జిల్లా స్థాయి సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ కు సంబంధించి అభ్యంతరాల పై చర్చించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా స్వచ్ఛత, ఖచ్చిత త్వంప్రజాస్వామ్యానికి కీలక మని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా, అర్హత లేని పేర్లు తొలగించే ప్రక్రియలో రాజకీ య పార్టీలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపుల పై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఇప్పటికే జిల్లాలోని నారాయణపేట మక్తల్, కోస్గి, మద్దూరు మున్సిపాలిటీలలో అన్ని వార్డులకు సంబంధిం చిన వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు లిస్టును ప్రచురించ డం జరిగిందని ఆయన గుర్తు చేశారు.ఏమైనా అభ్యంత రాలు ఉంటే తెలపాలని, ఏ చిన్న పొరపాటు లేని తుది ఓటరు జాబితాను రూపొం దించడంలో అన్ని పార్టీల నాయకులు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమా వేశంలో నారాయణపేట మున్సిపల్ కమిషనర్ గోల్కొం డ నర్సయ్య, మక్తల్ కమిష నర్ శ్రీ రాములు, కోస్గి కమిష నర్ నాగరాజు, మద్దూరు కమిషనర్ శ్రీ కాంత్, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారినిలు జయ సుధ, రాణి దేవి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభ్యంతరాలన్నిటిని పరిశీలించి పరిష్కరించడం జరుగుతుంది

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** మున్సిపల్ వార్డుల వారీగా ఈనెల 1న ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలన్నింటిని క్షణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో మున్సిపల్ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితా పై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల్లో ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా పై మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ లో 144,భూత్పూర్ మున్సిపాలిటీలో 88,దేవరకద్ర మున్సిపాలిటీ లో 9 అభ్యంతరాలు వచ్చాయని తెలిపారు. ముఖ్యంగా ఒక వార్డులో ఉన్న ఓటర్లు మరో వార్డులో రావడం, కుటుంబ సభ్యులకు వేరువేరు పోలింగ్ కేంద్రాలలో ఓట్లు రావడం, ఒక కాలనీ ఓటర్లు రెండు మూడు పోలింగ్ కేంద్రాలలో ఉండడం వంటి వాటిపై అభ్యంతరాలు ఉన్నట్లు రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలిపారు. వార్డువారిగా ప్రచురించిన ఓటరు జాబితా పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పునః పరిశీలన చేస్తున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ తెలియజేశారు. వీటన్నిటిని ఈ నెల 9 లోపు పరిశీలించి 10న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని,అంతలోపు ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీలు తెలియజేయాలని కోరారు. అక్టోబర్ 1, 2025 ఆధారంగా ఓటరు జాబితాలో అప్డేట్ అయిన వాటిని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, దీని ద్వారానే తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని వెల్లడించారు. ఏలాంటి తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించి మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆమె కోరారు. అంతకుముందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ ఈనెల 1న మున్సిపాలిటీలలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, అభ్యంతరాల స్వీకరణకై మున్సిపాలిటీలలో హెల్ప్ డెస్క్ తో పాటు, కంప్యూటర్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యంతరాలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని,ముసాయిదా జాబితా ముందే అన్ని రాజకీయ పార్టీలకు అందచేయాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మున్సిపల్ కమిషనర్లు, తదితరులు హాజరయ్యారు.

## హైటెన్షన్ వైర్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

### - జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణ పరిధిలోని విద్యానగర్ కాలనీలో ఇళ్లపైనున్న హై టెన్షన్ వైర్ల సమస్య గురించి శాసనసభలో ప్రస్తావించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి ఎన్నికైన తర్వాత విద్యానగర్ లో ఇళ్లపైనున్న హై టెన్షన్ విద్యుత్ వైర్ల సమస్యను గురించి గతంలో కల్వకుర్తి పర్యటనకు విచ్చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కాలనీవాసుల సమస్యను వివరించి వినతి పత్రం అందించగా త్వరితగతిన సమస్యను పరిష్కరించేలా చూడాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత శాఖ పంపించినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం శాసనసభ జిరో అవర్ లో ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యానగర్ కాలనీవాసుల సమస్యను గురించి మరొక్కసారి సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారన్నారు. గత 20 సంవత్సరాల క్రితం లేఅవుట్ యజమానులు చేసిన తప్పిదానికి నేటికీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రజలు ప్లాట్లు కొన్న తర్వాత విద్యుత్ హై టెన్షన్ వైర్లు ఏర్పాటు కావడంతో ప్లాట్లు కొనుక్కున్న వినియోగదారుల తీవ్రంగా నష్టపోయారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 20 సంవత్సరాలుగా కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను సభ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేత



**నవాబుపేట్ సూర్యా న్యూస్:** మండలంలోని ఇప్పటూరు గ్రామ పరిధిలోని గోవోనిపల్లికి చెందిన గోవు అంజయ్య అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.కాగా చికిత్స కోసం అతడి కుటుంబీకులు గ్రామ సర్పంచ్ రవికిరణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని కలువగా, ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ కింద ఎల్వోసీ మంజూరు చేయించారు. ఈమేరకు మంగళవారం రూ.5లక్షల ఎల్వోసీని బాధిత కుటుంబానికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్,నర్సింలు,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫెయిర్‌కు బయలుదేరిన విద్యార్థులు



**గద్వాల సూర్యన్యూస్:** ఈనెల 7, 8, 9 తేదీలలో కామారెడ్డి పట్టణ సమీపంలోని విద్యానికేతన్ హైస్కూల్‌లో జరుగు రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు జోగులాంబ గద్వాల జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు బయలుదేరారు. జిల్లా స్థాయి సైన్స్ ఫేయిర్ లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన జోగులాంబ గద్వాల జిల్లా నుంచి పాల్గొను వివిధ పాఠశాలల విద్యార్థులు మరియు గైడ్ టీచర్లు బయలుదేరుతున్న బస్సు యాత్రను. మంగళవారం ఐడిఓసి ప్రాంగణంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకమైన అంశాలను బయటకు తీయడానికి ఇలాంటి సైన్స్‌ఫెయిర్ ఉప యోగపడుతాయని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. రాష్ట్ర స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని అకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో డీఈఓ విజయలక్ష్మి, డీఎస్ఓ భాస్కర్ పాపన్న ఏసీజీ ఈ టి శ్రీనివాస్ , డిసిఇబి సెక్రటరీ ప్రతాప్ రెడ్డి, వీరశేఖర్ వైజ్ఞానిక అభిమానులు, కార్యాలయ సిబ్బంది మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పూలే చిత్రాన్ని ప్రదర్శించాలి

### - బీటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పట్నం చెన్నయ్య

**పాలమూరు సూర్య న్యూస్:** సామాజిక మార్పు కోసం మహాత్మా జ్యోతిబాపూలే దంపతుల చరిత్రను తెలియజేసేలా రూపొందించిన పూలే చిత్రాన్ని ప్రభుత్వం అన్ని పాఠశాలలో ఉచితంగా ప్రదర్శించేలా చూడాలని బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పట్నం చెన్నయ్య మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నో ఇబ్బందులు ఒడిదుడుకులతో ఎదుర్కొని పూలే చిత్రం విడుదల అయ్యిందని, విద్య ప్రాముఖ్యత, కులవ్యక్షత, సామాజిక న్యాయం, మహిళా విద్య, ఆత్మగౌరవం వంటి అంశాలను విద్యార్థులకు తెలియజేసేందుకు ప్రభుత్వం వెంటనే చిత్ర ప్రదర్శనకు కృషి చేయాలని కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజన సమాజం పూలే చిత్రాన్ని ఆదరించి కుటుంబ సమేతంగా పూలే చిత్రాన్ని చూడాలని వారి చరిత్ర తెలుసుకోవాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## వెనుజుల అధ్యక్షులు మధు రో ను తక్షణమే విడుదల చేయాలి -సిఐటియు

**పాలమూరు సూర్య న్యూస్:** వెనిజులా దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో ను ఆయన భార్య సిలియా ఫ్లోరెస్ ను తక్షణమే విడుదల చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ చివరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దుందుడుకు చర్యతో , అప్రజాస్వామ్యం గా అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గం అన్నా రు.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దుశ్చర్యలను అక్రమ అరెస్టులను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని కోరారు.మధురోను విడుదల చేసేంతవరకు ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరిక చేశారు. సిఐటియు రాష్ట్ర, జిల్లా నాయకులు కి ల్లె గోపాల్, వీ.కురుమూర్తి పద్మ,రాజ్ కుమార్, విష్ణు పాల్గొన్నారు.

## ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి -జిల్లా జడ్జి ప్రేమలత

పాలమూరు సూర్య న్యూస్: వివిధ కేసుల్లో జైలులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి ప్రేమలత అన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా జైలును సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షలు అనుభవిస్తున్న ఖైదీల బ్యారక్ లను కలియతిరిగారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ పనితీరును జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలులో వంటశాలను, జైలు పరిసరాలను పరిశీలించారు. రోడ్డు భద్రతను తమ వ్యక్తిగత బాధ్యతగా భావించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే అనేక ప్రాణాలను రక్షంచవచ్చని, ప్రమాదాలను నివారించవచ్చని, రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి ఇందిర, జిల్లా జైలు సూపరింటెండెంట్ ఏ వెంకటేశం, జైలు మెడికల్ ఆఫీసర్ మీర్జా అలీ బే గ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ రవీందర్ నాయక్, సభ్యులు యోగేశ్వరరాజ్, మల్లారెడ్డి, శివరాజు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ పై ....విచారణ

### - జెడ్పి సీఈఓ, డిఎంఅండ్ హెచ్ఓ, డిడబ్ల్యుఓలతో విచారణ కమిటీ ఏర్పాటు
### - పదేళ్లు చైర్మన్‌గా కొనసాగడంపై... పలు విమర్శలు - బైలాస్ కు విరుద్ధంగా... కమిటీ కొనసాగింపు
### - సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబ్ నగర్ జిల్లా చైర్మన్ నటరాజ్ రెడ్ క్రాస్ సొసైటీ నిబంధనలు, బైలాస్ లకు విరుద్ధంగా గత పది సంవత్సరాలు చైర్మన్ గా కొనసాగడంతో పాటు సొసైటీలో పలు అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో గల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో మహబూబ్ నగర్ జెడ్పి సీఈఓ, డిఎంఅండ్ హెచ్ఓ, డిడబ్ల్యుఓ లతో కూడిన త్రీసభ్య కమిటీ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ నిబంధనలను, బైలాస్ ను ఆ కమిటీ సభ్యులు పరిశీలించారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనరిక్ మెడికల్ షాప్ లో మందుల కొనుగోలుకు సంబంధించి రాయలసీమకు చెందిన ఓ వ్యక్తి మెడికల్ ఏజెన్సీతో గత పదేళ్లుగా ఎలా మందులు కొంటారని ఆరా తీసినట్లు తెలిసింది. బ్లడ్ బ్యాంకు నిధుల నుండి సదరు రాయలసీమ మెడికల్ ఏజెన్సీకి డబ్బులు చెల్లించడంపై కమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే బ్లడ్ బ్యాంకు నిర్వాణ, ఆర్థిక లావాదేవీలు, మీటింగ్ హాల్, అనాథాశ్రమం నిర్వాణకు సంబంధించి పూర్తి వివరాలను సంక్రాంతి పండుగ అనంతరం రాబోయే పదిహేను రోజుల్లో అందించాలని త్రీసభ్య కమిటీ నటరాజ్ ను ఆదేశించినట్లు తెలిసింది.

**నటరాజ్ పై న్యాయపోరాటం..... కొనసాగిస్తా :** రెడ్ క్రాస్ సొసైటీ నిబంధనలను తుంగలో తొక్కి, ఒంటెద్దు పోకడలతో ఇష్టానుసారంగా, నిరంకుశత్వంగా వ్యవహరిస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబ్ నగర్ జిల్లా చైర్మన్ నటరాజ్ పై న్యాయ పోరాటం కొనసాగిస్తానని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ తన సొంత జాగీరుగా గత 10 సంవత్సరాలుగా రెడ్ క్రాస్ సొసైటీలో చైర్మన్ గా వ్యవహరిస్తూ, గత పదేళ్లుగా ఒక్కరికే మెడికల్ షాప్ ఎట్లా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. డయాబెటిక్ పేషెంట్ అయిన నటరాజ్ వందలసార్లు రక్తదానం చేయడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ వందలసార్లు రక్తదానాలపై సైతం పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని ప్రవీణ్ డిమాండ్ చేశారు. అంతేకాకుండా రెడ్ క్రాస్ సొసైటీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తుల జీతాల చెల్లింపు వ్యవహారంలో నటరాజ్ ఇష్టానుసారంగా వివరిస్తున్నారని, టెక్నీషియన్ కంటే డ్రైవర్ కు జీతాలు ఎక్కువ ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. గత 20, 23 ఏళ్లుగారెడ్‌క్రాస్‌లో పనిచేస్తున్న ఉద్యోగస్తులను పక్కనపెట్టి, కొత్తగా వచ్చిన వారికి ఇంక్రిమెంట్‌ల పేర్లతో వెయ్యి నుండి 2000 రూపాయలు అధికంగా చెల్లిస్తున్నారని ఆయన విమర్శించారు. గత పదేళ్లుగా మహబూబ్‌నగర్ రెడ్‌క్రాస్ సొసైటీలో నటరాజ్ ఆధ్వర్యంలో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టే వరకు తాను న్యాయపోరాటం కొనసాగిస్తానని ప్రవీణ్ తెలిపారు.

## ఫుడ్ పాయిజన్‌కి కారకులైన వైస్ ప్రిన్సిపల్ అరుణనీ సస్పెండ్ చేయాలి

### - సి.రాజు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** నంచర్ల సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాలను మంగళవారం ఏఐఎస్ఎఫ్ బృందం పర్యటించారు. సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విచారణ నిమిత్తం స్కూలుకు వచ్చిన డిసిఒ వాణికి ఏఐఎస్ఎఫ్ నేతల వినతి పత్రం ఇచ్చారు. మహ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అరుణ నిర్లక్ష్యంతో పాఠశాల విద్యార్థినులు దాదాపు 20 మందికి పైగా తీవ్రమైన అస్వస్థతకు, వాంతులు,విరోచనాలకు గురయినారని, నిర్లక్ష్యంతో గురుకుల విద్యార్థినిల జీవితాలతో చెలగాటమాడుతున్న వైస్ ప్రిన్సిపల్ అరుణను తక్షణమే సస్పెండ్ చేయాలని విద్యార్థినిలకు ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు డిమాండ్ చేశారు. నంచర్ల సాంఘిక సంక్షమ గురుకులంలో ఫుడ్ పాయిజన్ సంఘటన నేపథ్యంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) ప్రతినిధి బృందం నంచర్ల గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులను పరామర్శించారు. నంచర్ల గురుకుల సంఘటనలపై తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, చర్యలు తీసుకోకుంటే ఇట్టి సమస్యపై ఉన్నత అధికారులు దృష్టికి తీసుళ్లడమే కాకుండా ప్రత్యక్ష కార్యచరణకు దిగుతామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శేఖర్, నరేష్, ధర్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక రంగాలతో బాలల ప్రతిభకు పునాది : వైస్ ఛాన్సర్ జీ. ఎన్.శ్రీనివాస్



**పాలమూరు సూర్య న్యూస్:** చదువుతోపాటు సాంస్కృతిక రంగాల్లో బాలికలను ప్రోత్సహించడం వల్ల వారి భవితకు పునాది పడుతుందని పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ జీ.ఎన్.శ్రీనివాస్‌అన్నారు. పిల్లలమర్రి బాలోత్సవకమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్లో మంగళవారం జరిగిన బాలోత్సవం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.పిల్లలకు ఇష్టమైన ఆటపాటలతో పాటుఆయాఅంశాల్లో ప్రోత్సహించడం వల్ల నాయకత్వ లక్షణాలు వెలువడుతాయని, పలు రంగాల్లో రాణించే అవకాశం ఉంటుందన్నారు. పోటీ తత్వం పెరుగుతుందని, ధైర్యంగా ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వేలాది మంది పిల్లల్ని ఒకే దగ్గరికి చేర్చి వారి నైపుణ్యానికి పదును పెట్టే బాలోత్సవం పిల్లల జాతర ప్రతి ఏటా విజయవంతంగా కొనసాగాలని కాంక్షంచారు. గొప్ప అవకాశం కల్పించిన బాలోత్సవం కమిటీ నిర్వాహకులను అభినందించారు. బాలోత్సవం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బెక్కం జనార్ధన్, డాక్టర్ ప్రతిభ మాట్లాడుతూ త్వరలో బాలలు ప్రదర్శించిన అంశాలు అద్భుతంగా ఉన్నాయని, ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో నిర్వహించబోతున్నామన్నారు. శ్రమతో ముడిపడిన పాటలు, సురవరం గోరేటి వంటి మహానుభావుల గన్న పాలమూరు జిల్లా మట్టి పాటలు అభ్యుదయ పాటల కళాకారులకు పుట్టిన ఖిల్లా అన్నారు.కళకళ కోసం కాదు కళా ప్రజల కోసం గుర్తించాలన్నారు. బాలల ప్రతి భ పాట వాళ్లను వెలికి తీయడమే కాదని, సున్నితత్వం పెంచకుండా శారీరక మానసిక దృఢత్వంతో తయారయ్యేలా పెంచాలన్నారు. పాఠశాల స్థాయిలో పాల్గొన్న ఆటపాటలు జీవిత గుర్తుగా ఉంటాయని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పిల్లల ప్రతిభను జిల్లా పేరును దిగంతాలకు చాటాలని,బాలోత్సవ నిర్వహిస్తున్నామన్నారు. బాలోత్సవం నిర్వాహణ కు తోడ్పడ్డ ప్రముఖులకు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రెండు రోజులపాటు జరిగిన వివిధ అంశాల్లో ప్రతిభ చాటి ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు అందజేశారు. జడ్జిలుగా వ్యవహరించిన వారికి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో మెజిస్ట్రేట్ శశిధర్, డాక్టర్ మహేష్ బాబు,బాలోత్సవం రాష్ట్ర కార్యదర్శి సోమయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరాంజనేయులు, కోశాధికారి ప్రమోద్ కుమార్, కమిటీ ప్రతి విధులు జగపతిరావు, లక్ష్మణ్ గౌడ్,పులిజమున, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని ఆయా గ్రామాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పీఆర్టీయూటీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆంగ్ల నూతన సంవత్సర పీఆర్టీయూ టీఎస్ సంఘం క్యాలెండర్,టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించి అందజేశారు. మండల అధ్యక్షులు దండు శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో 2004 తర్వాత నియామకం అయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్( సి పి యస్)ను రద్దు చేసి పాత పెన్షన్ తీసుకువస్తామని హామీ ఇచ్చారు, కానీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా సర్కార్ నుంచి ఎలాంటి పురోగతి లేదని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పాత పెన్షన్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సర్కార్ ఉపాధ్యాయులు నెలకొన్న సమస్యలు పరిష్కరించి ఉద్యోగ ఉపాధ్యాయులకు మేలు చేయాలని ఆయన కోరారు. ఆనంతరం మండల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బృందానికి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులు గణేష్ సింగ్, సంతోషి, నాగభూషణం, సోమనాథ రెడ్డి,మండల అధ్యక్షులు దండు శేఖర్, ప్రధాన కార్యదర్శి యం ఆర్ అజయ్, గౌరవ అధ్యక్షులు యన్ శివరాజ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్ మరియు కార్యవర్గ సభ్యులు ఖాసిం అలీ, నర్సింహులు, రవికుమార్, రవితేజ, అనిల్,వినోద్, రేఖా,మమత, అనిల్, సూర్యకాంత్ ,సంగీత, తస్లీమ్ ,శాలిని, కుర్షిద్, షెహ్నాజ్, థెరీసా, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని పంపిణీ చేసిన సర్పంచ్



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు మండలం బాల కిష్టపురం గ్రామంలో మంగళవారం అంగన్వాడి కేంద్రం నందు గ్రామ సర్పంచ్ సత్తన్న లబ్ధిదారులకు పౌష్టి కాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులను క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని సూచించారు. ప్రభుత్వ ఇచ్చే సహాయాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హరి రామ్ సాగర్, ఉపసర్పంచ్ సురేందర్, అంగన్వాడీ టీచర్లు మాసుంబి ,సుమిత్ర ,ఆశా కార్యకర్తలు యశోద ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పండితుల సమస్యలు పరిష్కరిస్తా - డీఈఓ గోవిందరాజులు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** భాషా పండితుల సమస్యలు జిల్లా స్థాయిలో ఎలాంటివి ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తానని నారాయణపేట జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ గోవిందరాజులు గారు హామీ ఇచ్చారు. మంగళవారం నాడు డీఈఓ కార్యాలయంలో ‹రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ (=ఖుఠా–ఖా)‹ రాష్ట్ర నూతన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు సి.జగదీశ్ మాట్లాడుతూ ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయించేలా, లేదా సంబంధిత సబ్జెక్టులోనే ప్రశ్నలు ఉండేలా, అందరికీ ఒకే అర్హతగా సమానమైన మార్కులు ఉండాలనే విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని కోరగా, తప్పకుండా జిల్లా ఉపాధ్యాయుల అభిప్రాయాలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని డీఈఓ గారు హామీ ఇచ్చారు. తన కార్యాలయ పరిధిలో భాషాపండితులకు సంబంధించి ఎలాంటి పనులున్నా సత్వరమే పూర్తయ్యేలా చూస్తానని ఆయన అన్నారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలతో పాటు విలువలు, నైతికవిద్య బోధించే పండితులంటే తనకు ఎంతో గౌరవమని డీఈఓ తెలిపారు. ఎంఈఓ బాలాజీ ఏక్ బోటే గారు,జిల్లా అధ్యక్షుడు రుద్ర సముద్రం రాములు, ప్రధాన కార్యదర్శి విభీషణ్, జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్, సహ కార్యదర్శి నగేష్ హర్షిద్, కోశాధికారి అశోక్, సిద్దేశ్వరి, హెచ్.నర్సింహా, మహబూబ్‌నగర్ జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీరాములు మొదలైనవారు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలి

### - డిఈఓ రమేష్ కుమార్



**తెలకపల్లి సూర్య న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన సామర్థ్యాలు అందేలా కృషి చేయాలని, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా నాణ్యమైన బోధన ఉపాధ్యాయులు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. తెలకపల్లి మండల పరిధిలోని బండపల్లి ప్రాథమిక పాఠశాల, గట్టు నెల్లికోదురు ప్రాథమికోన్నత పాఠశాలలను డిఈవో రమేష్‌కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించే విశ్వాసామర్థ్యాలను చతుర్వేది ప్రక్రియలు విద్యార్థుల బోధన సామర్థ్యాలను పెంపొందించాలని డీఈఓ సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు.

# కృష్ణా జాలల కోసం బిఆర్ఎస్ పోరుబాట

### - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ ప్రజాప్రతినిధులు



**ఆత్మకూర్/ సూర్యన్యూస్:** నీటి లభ్యత లేని జూరాల దగ్గర పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకం చేపడతాం అన్న కాంగ్రెస్ పార్టీ ప్రకటనలను మాజీ మంత్రిలు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మరెడ్డి పత్రికా సమావేశంలో ఖండిస్తూ మాట్లాడారు. నీటి లభ్యత లేని జూరాల నుండి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును నిర్మిస్తామనడం హాస్యాస్పదం అని అన్నారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా 50టి.ఎం.సిల నీటితో రిజర్వాయర్లు నింపడమే.సి.ఆర్ లక్ష్యంగా సాగిందని స్పష్టం చేశారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జూరాల నుండి చేపట్టాలని కాంగ్రెస్ కొత్త వాదన తెరమీదకు తీసుకొస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఏనాడు ఈ అంశంపైపోరాడలేదు,పన్నెండేళ్ళ తరువాత ఇప్పుడు కాంగ్రెస్ నాయకులకు గుర్తు వస్తుంది అని తెలిపారు. 27 వేల కోట్లునిధులు ఖర్చు చేసినం,పాలమూరు ప్రాజెక్టు పై కాంగ్రెస్ నాయకులు కేసులు వేసారు అని ఆరోపించారు. జూరాలను ఎత్తుకోవడమే పాలమూరుకి నీళ్లు ఇవ్వొద్దు అని, అసెంబ్లీలో వాళ్లకు ఇష్టమొచ్చినట్లు పిపిటి ఇచ్చారు అని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు కృష్ణ నీళ్ల పై క్లారిటీ ఇచ్చారు, కృష్ణా నది నీళ్ల పై క్లారిటీ కోసమే ప్రాజెక్టుల బాట పట్టినం అని తెలిపారు. కృష్ణా నీళ్ళు మనకు దక్కకుండా మొదటి నుండి కుట్రలు జరిగాయి, పాలమూరు జిల్లా బాగుపడ టానికి నిజాం కాలంలో అనేక ప్రాజెక్టు లు చేపట్టారు, నిజాం కాలంలో చేపట్టిన ప్రాజెక్టులు కేంద్రంలోని నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసింది,ఉమ్మడి ఏపీలో తెలంగాణ కోసం ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదు అని ఆరోపించారు. సిద్ధేశ్వరం దగ్గర కట్టాల్సిన ప్రాజెక్ట్ శ్రీశైలం వద్ద కట్టారు. కృష్ణా నీళ్లను గ్రావిటీ ద్వారా వాడుకునే వీలు లేకుండా ఉమ్మడి ఏపీలో ప్రాజెక్టులు కట్టారు, పాలమూరును చూసి బాధతో బచావత్ ఇరవై టీఎంసీలు కేటాయించారు. శ్రీశైలం ప్రాజెక్టు ఇరిగేషన్ కు వాడుకోవ డానికి వీలు లేదు అన్నారు.15 టీఎంసీ లు మద్రాస్ మంచినీళ్ళు తీస్తుల్లారు,

● పోతిరెడ్డిపాడు వద్ద నదిని మలుపుకు పోయే అంత పెద్దది చేశారు, శ్రీశైలం సోర్స్ పెడితే ఎక్కువ నీళ్లు తెలంగాణ వాడుకుంటుందనే కుట్ర వెనకటి నుండి ఉంది,జూరాలకు వరద వచ్చేది సగటున 25 నుండి ముప్పై రోజులే, జూరాల నుండి ఇప్పటికే ఆరు లక్షల పై చిలుకు ఎకరాలకు నీళ్ళు వస్తున్నాయి,జూరాల మీద పెట్టిన పంపులు ఎన్ని రోజులు నడుస్తున్నాయో లెక్క తీయండి కానీ సవాలు విసిరారు.45 రోజులకు మించి నడవడం లేదు.145 మెగా వాట్ ల పవర్ ఉన్న మోటర్‌లు పదినడిపించి జూరాల నుండి 90 టీఎంసీలు ఎత్తిపోయడం అసాధ్యం. అందుకే జూరాల నుండి శ్రీశైలంకు మార్చాం. జూరాల నుండి నీళ్ళు తీస్తులితే 45 గ్రామాలు ముంపు కి గురి అవుతాయి. 77వేల ఎకరాలుభూమి సేకరించాలి. ఇవన్నీసాధ్యం అవుతాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మంత్రులు తలతోక లేకుండా మాట్లాడుతున్నారు. శ్రీశైలం, సాగర్ ఆంధ్రా ప్రయోజనాలు కాపాడటం కోసమే కట్టారు. శ్రీశైలం వద్ద పాలమూరు ప్రాజెక్టు కడితే మూడు సార్లు రిజర్వాయర్‌లు నింపుకోవచ్చు. 68 టీఎంసీల నీళ్ళు ఒక్కసారి వస్తే పాలమూరు ముఖచిత్రం మారిపోతుంది. ఇదిఇష్టం లేనటువంటివారుఅనేక రకాలు అడ్డుకుంటున్నారు. ఆంధ్రా నాయకులకు బానిసలుగా మారిన ప్రభుత్వ పెద్దలు విచిత్రంగా మాట్లాడుతున్నారు. సీఎంకు ఇరిగేషన్ మీద అవగాహన లేదు అని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి కన్ఫ్యూస్ అయి మందిని తప్పుదోవ పట్టిస్తున్నారు.

● ప్రాజెక్ట్ తొంబై శాతం పూర్తి చేస్తే మిగిలిన పనులు చేసి నీళ్ళు ఇవ్వాలి. అది చేయకుండా ప్రాజెక్టు తప్పు అని మాట్లాడుతున్నారు. ఇంతకంటే అవగాహనరాహిత్యం ఉంటుందా? అని ప్రశ్నించారు పాలమూరు ఎడారిగా మార్చి దివాళా తీయించడమే కాంగ్రెస్ పార్టీ పనిగా పెట్టుకుందని విమర్శించారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..పాలమూరు జిల్లా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అత్యంత నష్టపోయింది, ఈ జిల్లా గురించి ఎవరు పట్టించుకోలేదు. 100 శాతం కృష్ణ బేసిన్‌లో మహబూబ్‌నగర్ జిల్లా ఉన్నది. ఇప్పటికే జూరాల ఎండిపోయింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కుకి నీళ్లు ఎట్లా తీసుకుపోతారు. క్రాప్ హాలీడే ఇచ్చిన జూరాల నుండి 70 టీఎంసి నీళ్ళు ఎట్లా తీసుకుపోతారు. జూరాల ప్రాజెక్టు పూర్తి కావడానికి తెలంగాణ వాదం. రెండు వందల టీ ఏంసి ఉన్న ప్రాజెక్ట్ వదిలి బురద ఉన్న ప్రాజెక్ట్ నీళ్ళు ఎత్తిపోయాలని కాంగ్రెస్ పార్టీ చెప్తుంది. పాలమూరు జిల్లా ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్ళు ఇవ్వాలి. ఆంధ్రా నాయకుల ఒత్తిడికి తలొగ్గకుండా నీళ్ళు సాధించాలి. జిల్లా కాంగ్రెస్ నాయకులు రాజకీయ కోణం కాకుండా జిల్లా బాగు కోసం పని చేయండి. అని అన్నారు. ఈ కార్యక్రమములో ఎం.ఎల్.ఏ విజయుడు, ఎం.ఎల్.సి నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం.రామ్ మోహన్ రెడ్డి,మర్రి. జనార్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, పట్నం. నరేందర్ రెడ్డి ,ఆల.వెంకటేశ్వర రెడ్డి, అంజన్న యాదవ్, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, మాజీ ఛైర్మెన్ గాయత్రి రవికుమార్, మాజీ జెడ్.పి.వైస్ ఛైర్మన్ వామన గౌడ్,మాజీ జెడ్.పి.టి.సి విశ్వేశ్వర్, చెన్నాకేశవ రెడ్డి, పలుస. రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్స్ బండారు. కృష్ణ, నాగన్న యాదవ్, .మాణిక్యం, జోహెబ్ హుస్సేన్, చిట్యాల.రాము, ఆత్మకూరు మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ అమరచింత మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్ ,టిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఇంచార్జ్ ఎంపీడీవో లక్ష్మ నరసింహ



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామంలో మంగళవారం చిన్న చింతకుంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇంచార్జ్ లక్ష్మ నరసింహ ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించడం జరిగింది. ప్రభుత్వము మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు సకాలంలో త్వరగా పూర్తి చేసుకొని ఇంటి బిల్లులను పొందాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంజిత్ కుమార్ ఉపసర్పంచ్ సుతారి బుచ్చన్న పంచాయతీ కార్యదర్శి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఖాజా బేగం అన్వర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు



**కోడేరు, సూర్యన్యూస్ :** మండలం లోని నర్సాయిపల్లి గ్రామంలో రైతు వేదిక దగ్గర జరిగినటువంటి ఎస్బిఐ జీవనం ప్రాజెక్ట్ టీవీ ముక్త్ ఇంటివేటివ్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించారు. ఊర్లో ఉన్న దగ్గు , ఆయసం, గొంతు నొప్పి ఉన్నవారికి , ఎక్స్రే టెస్టను శాంపిల్స్ తీస్తుల్లడం జరిగింది. సర్పంచ్ కాజా బేగం అన్వర్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి ఇబ్బంది ఉన్న గవర్నమెంట్ డాక్టర్ల చే ఊర్లో ప్రతి ఒక్క చెకప్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో మాజీ ప్రెసిడెంట్ జంబుల బుచ్చా రెడ్డి, మెంబర్ లు సీతమ్మ, శ్రావణి పృథ్వీరాజ్, ఆంజనేయులు, లక్ష్మ నరసింహ, జమ్ముల భీమిరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ వసంత వెంకటేష్, ఎజ్జు అంజి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్,
కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్,
కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757